www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com
శనివారం 28, జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 237 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily



AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure


## పివి సంస్కరణలే దేశాన్ని
# బలోపేతం చేశాయి

జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్



వార్త 2లో

## నిన్న జూరాల..
# నేడు మంజీర

- సర్కార్ అసమర్థతకు నిదర్శనం
- మాజీమంత్రి కేటీఆర్ విమర్శలు



వివరాలు 2లో..

జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

## సాగు నీటి ప్రాజెక్టుల
# భవితవ్యం ప్రశ్నార్థకం

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



వార్త 2లో

# నిజామాబాద్‌కు రేపు అమిత్ షా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌కు అమిత్ షా రానున్నారు. ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమా నంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు బయల్దేరతారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే, బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు.





## ఫోన్ ట్యాపింగ్‌లో
# డైలీ సీరియల్

- అనవసర నేతలను విచారిస్తున్న సిట్
- ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు
- దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు
- మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు వెల్లడి

వివరాలు 2లో..

# అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

క్యాంటీన్ల పేరు మార్పుపై

## బండి ఆగ్రహం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను



మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## హుస్నాబాద్ అన్ని రంగాల్లో
# అభివృద్ధి చేస్తాం

- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి
- ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు
- ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి

వివరాలు 8లో..





వివరాలు 2లో..

# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క

# ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

## అనవసర నేతలను విచారిస్తున్న సిట్

## ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు

## దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు

## మెద్ బిజెపి ఎంపి రఘునందన్ రావు వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిదగుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించు కోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమ్జ్గ్గ÷న్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.

# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

## మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క

**ములుగు, అక్షిత ప్రతినిధి :**

ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

## జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పేద విద్యార్థుల ఆకలి మంటలు

## భోజనం పెట్టకుండా గోస పెడుతున్నారు: కెటిఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టుకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణరావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందాల పోటీల్లో విందులకు ప్లేటు భోజనం రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయా ల్లో విద్యార్థులకు కనీసం ప్లటెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాలలో భోజనం పెట్టకుండా గోస పెడుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది.

# నిన్న జూరాల..నేడు మంజీర

## సర్కార్ అసమర్థతకు నిదర్శనం మాజీమంత్రి కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆఫ్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్-బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.

# సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు. బనకచర్లపై పీపీటీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రా కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పోరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలవలేదని చెప్పుకొచ్చారు. చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. మంజీర డ్యాం ఆప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌ల్లో పగులు వచ్చాయి. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు.. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి తెచ్చావు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళితులకు అన్యాయం

## ఇలాంటి వివక్ష గతంలో ఎప్పుడూ చూడలేదు

## బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో దళితుల పట్ల చూపిస్తున్న వివక్ష ఆర్ఎస్పీ మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా, వేణు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను ఆపేసిన ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. అంటే మీ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లో వాట్సాప్‌లో బీఆర్ఎస్ స్టాటస్ పెట్టుకుంటే, ఎస్సీలైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనవసరం లేదని షరతులు విధించి ప్రోగ్రాం తయారు చేసింద్రన్న మాట! మరీ ఇంత చిల్లర పాలనా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీతోపాటు కేసీఆర్ ఫొటో వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకు బుధవారం మంత్రి వివేక్ నిర్వహించే కార్యక్రమంలో తనకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను ఆపేసినట్టు మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా ? వేణు దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం ఉదయం పోలంపల్లిలోని తమ గుడిసె ముందు మాట్లాడారు. ఎస్సీ మాదిగ అయినందునే వివక్ష చూపి ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ ఇవ్వలేదని ఆరోపించారు. ఈ విషయమై ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పంచాయతీ కార్యదర్శి సృజనను కలిస్తే.. మంత్రి పీఏ ప్రొసీడింగ్ ఆపేయమని చెప్పారని, బీఆర్ఎస్ స్టేటస్‌లు ఎందుకు పెడుతున్నారని పంచాయతీ కార్యదర్శి పేర్కొనడంతో వారు కంగుతిన్నారు. వాట్సాప్ స్టేటస్ పెట్టడం వల్లే మంత్రి పీఏకు ఫిర్యాదు వెళ్లిందని, అందుకే ప్రొసీడింగ్ ఇవ్వడం లేదని ఆమె తెలిపినట్టు వారు వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం అర్హులందరికీ ఇందిరమ్మ ఇవ్వాలని చెప్తున్నారని, ప్రజాపాలన అంటే ఇదేనా? అని వారు ప్రశ్నించారు. ప్రొసీడింగ్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.



# 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు

## వీరి సమస్యలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శ

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

: ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం హరీష్‌రావును కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ జీవితాలు దయనీయంగా మారాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడాలని వారు కోరారు. సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని మండపడ్డారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు. ఆటో కార్మికులు తమ ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారని హరీష్‌రావు అన్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో కార్మికులు తమ కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన బీఆర్ఎస్ మాట్లాడిందని గుర్తుచేశారు. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఆటో కార్మికులకు కేసీఆర్ అండగా ఉంటారని హరీష్‌రావు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాది రూ.12 వేల చొప్పున రెండేళ్లుగా ఒక్కో ఆటో కార్మికుడికి బాకీపడిన రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



# హెల్మెట్ రక్షణ కవచంగా ఉపయోగపడుతుంది

## వాహనదారులు అందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలి

## మహేశ్వరం ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

హెల్మెట్ వాడడం వలన కలిగే ప్రయోజనాలపై మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి సాగర్ రహదరిపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు. వాహనదారులు అందరూ తప్పక హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. అనంతరం సాగర్ రహదారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహనదారులను ఆపి వారికి ఫైన్ విధించకుండా హెల్మెట్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సీఐ గురు నాయుడు, ఎస్ఐ సాయినాథ్ గౌడ్, ట్రాఫిక్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి...!

## డాక్టర్లు అందుబాటులో ఉండాలి...!!

## నిరంతరం పర్యవేక్షణ ఉండాలి...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు.ఇందులో భాగంగా ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్... పనితీరుకి సంబందించిన డెమోని కలెక్టర్ పరిశీలించి... వచ్చే వారం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేపట్టాలన్నారుఫిజియోథెరపీ విభాగం సేవల గురించి డాక్టర్ లను అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ నిల్వకేంద్రం నిర్వహణ పై అప్రమత్తంగా ఉండాలని.. అకస్మాత్తుగా రక్తం సరఫరా చేసేందుకు సరిపడా యూనిట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్యం కోసం వచ్చిన మహిళలతో... కలెక్టర్ మాట్లాడగా... ముక్కులో కండ పెరిగిందని, పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని, ఆపరేషన్కు చేయించుకోవడానికి వచ్చామని వారు కలెక్టర్ కి తెలిపారు. కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన మరొక పేషెంట్ దరావత్ మంజులను ఆసుపత్రి వైద్య సేవల గురించి కలెక్టర్ అడగగా... పాము కరిచిందని, వెంటనే ఆసుపత్రికి రాగా సకాలంలో వైద్యం అందినట్లు తెలిపారు. డయాలసిస్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించగా... రఘునాథపల్లి మండలం నవాబుపేటకు చెందిన బూడిద మేఘన మాట్లాడుతూ... వారానికి రెండుసార్లు డయాలసిస్ చేయించుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం భోజన సదుపాయాలపై కలెక్టర్ రోగులను అడిగి తెలుసుకున్నారు. భోజనం సకాలంలో పెడుతున్నట్లు తెలియచేయగా.. కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్లతో మాట్లాడుతూ... వైద్యులు అందుబాటులో ఉండాలని అలాగే నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల పర్యవేక్షకులు గోపాలరావు ఆర్.ఎం.ఓ. లక్ష్మీనారాయణ, డాక్టర్లు అనురాధ శంకర్, పద్మ ప్రభ వైద్య ఉన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేయజూస్తున్న కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో బీడి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి కోరారు. శుక్రవారం పోచమ్మ మైదాన్ ప్రాంతంలోని 13వ డివిజన్,దేశాయిపేట ఎంహెచ్ నగర్ లో బీడి కార్మికుల సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ బషీర్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించారు,ఈ కార్యక్రమంలో కాసు మాధవి మాట్లాడుతూ బీడి అండ్ సిగార్ చట్టం 1966 చట్టం ప్రకారం నెలలో 26 రోజులు పని దినాలు కల్పించాలని ఉండగా కనీసం పదిరోజులు కూడా పని కల్పించలేని పరిస్థితి నెలకొందన్నారు. వెయ్యి బీడీలు చేస్తే కనీసం ఐదువందల రూపాలయలు చెల్లించాల్సి ఉండగా నూటా ఎనభై కంటే తక్కువ చెల్లిస్తూ కార్మికుల శ్రమను కారుచౌకగా దోపిడీ చేస్తున్నారన్నారు. సామాజిక భద్రత కల్పిస్తూ నెలకు నాలుగు వేల రూపాయలు పెన్షన్ గా చెల్లించాలని,4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల నూతన కమిటీ అధ్యక్షురాలుగా కోడూరు రజిత,ను మిగితా కమిటి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రజకులు రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమించాలి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

రజకులు ఐక్యతగా ఉండి హక్కుల సాధన కోసం, పోరాడుతూనే రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు. తిరుమలగిరి పట్టణంలోని శుక్రవారం నాడు మండల రజక సంఘం నూతన కమిటీ కి సన్మానోత్సవ సమావేశంలో తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రజక సామాజిక వర్గం వారు పది లక్షల మంది ఉన్న రాజకీయంగా ఒక ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారని, జనాభా దామాషా ప్రకారం ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ, ఒక ఎంపీ తో పాటు రెండు ఎమ్మెల్సీలు ఉండాలని అన్నారు. రాష్ట్రంలో రజకులు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక, ఆర్థిక ప్రభుత్వాల పైన పోరాడి హక్కులను సాధించుకోవాలని అన్నారు.

# ముగిసిన మూడు రోజుల పరిశీలన...!

## కలెక్టర్ ని కలిసిన కేంద్ర బృంద సభ్యులు!!

## భూగర్భ జల సంరక్షణ తీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేసిన బృందం...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జల శక్తి అభియాన్ కింద నేషనల్ వాటర్ అవార్డు లో భాగం గా క్షేత్ర స్థాయి పరిశీలనకై వచ్చిన కేంద్ర బృందం పర్యటన శుక్రవారం ముగియడంతో బృంద సభ్యులు...కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూగర్భజల సంరక్షణకై చేపట్టిన చర్యలు, గ్రామాల లో పారిశుద్ధ నిర్వహణ తీరు బాగుందన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధి కూడా భూ గర్భ జలాల సంరక్షణ కి చాలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మన జిల్లా మన నీరు లో భాగం గా... తక్కువ ఖర్చు తో కలెక్టరేట్ లో నిర్మించిన ఇంకుడు గుంత ని కేంద్ర బృందం సభ్యులు పరిశీలించి... చాలా మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. కాగా ఈ మూడు రోజుల పర్యటన లో భాగం గా కేంద్ర బృంద సభ్యులు... అశ్వరావు పల్లి ఆర్ఎస్ రిజర్వాయర్, మీదిగొండ చెక్ డాం, వెల్ది లో బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్,చాగల్లు లో ఆయిల్ ఫామ్ సాగు , నెల్లుట్ల లో ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ప్లాంటేషన్ నర్సరీ, రఘునాథ్ పల్లిలో ఫీజో ఎలక్ట్రిక్ మీటర్ పాలకుర్తిలో ఫామ్ పాండ్స్ , వాటర్ ట్యాంకు, పైప్ లైన్ నిర్మాణాలు, కంపోస్ట్ షెడ్డు, జనగాం లోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు మొదలగునవి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డి ఆర్ డి ఓ వసంత తదితరులు పాల్గొన్నారు.







# మరోమారు మానవత్వం చాటుకున్న యువనాయకులు జెర్కొని రాజు



**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి:**

రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వాస్తవ్యులు చింతకింద నర్సింహా యొక్క కూతురైన హర్షిత వయస్సు 9 సంవత్సరాలు గిలియన్-బారే సింద్రోమ్ (జి బి స్ )కండరాల బల హీనతతో బాధపడుతున్న చిన్నారిని చూసి తరించిపోయిన జెర్కొని రాజు 30000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం వారికి అందించడం జరిగింది. ఈ వ్యాధి లక్షలో ఒకరికి వచ్చే అరుదైన వ్యాధి.ప్లాస్మా ఎక్చేంజ్,ఇంట్రావీనస్ ఇమ్యునోగ్లోబులిన్ చికిత్స కు అయ్యే ఖర్చుకు ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న.అని నిరూపించుకున్నాడు.ఈ కార్యక్రమంలో జెర్కొని విరేష్, నూకల అశోక్ కుమార్, నేనావత్ జలేందర్, నేనావత్ సతీష్ నాయక్, బంకుల కిశోర్,ప్రసాద్ గౌడ్,వాలేశెట్టి సాయి కుమార్,బుద్ది శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమినేట్ ప్రభుత్వ హాస్పిటల్ కు సౌకర్యాలు కల్పించాలి

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మంకాల విజయమ్మ



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

ఎలిమినేడు ప్రభుత్వ హాస్పిటల్ కు సౌకర్యాలు కల్పించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎలిమినేడు ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలు వైద్యం కోసం ప్రతిరోజు 70 మంది రోగులు ఎలిమినేడు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు. తుర్కగూడ, కప్పపహాడ్, ఎలిమినేడు, మాదాపురం, జబ్బర్ గూడ, పోచారం గ్రామాల నుంచి వస్తున్నారని తెలిపారు. కానీ వచ్చే రోగులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి సరిపడా సిబ్బంది ఉన్న అటెండర్ లేరన్నారు. వెంటనే ఎలిమినేడు ఆసుపత్రికి అటెండర్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు. వైద్యం పేదలకు అందరి ద్రాక్షగా మారిందన్నారు. కనుక పేదల కోసం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలకు సౌకర్యాలు పెంచి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి దేవరకొండ ఇందిరా పాల్గొనడం జరిగింది.

# జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా 3వ సారి ఎన్నిక.

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా మూడవసారి ఏకగ్రీవంగా కడెం లింగయ్య ఎన్నికయ్యారు.జూన్ 26 తారీకు సూర్యాపేట జిల్లా దురాజ్పల్లి లింగమంతుల స్వామి గుట్టపై జరిగిన జిఎంపిఎస్ జిల్లా మహాసభలు అత్యంత ఉత్సాహపూర్వకంగా గొర్రెల మేకల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా మహాసభ జయప్రదం చేశారు. జిల్లా మహాసభల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ పాల్గొని కడెం లింగయ్యను మూడవ సారి జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నరు. లింగయ్య చిన్ననాటి నుండే కమ్యూనిస్టు ఉద్యమానికి ఆకర్షితుడై సిపిఎం పార్టీ, నాయకుడిగా అదే విధంగా అనేక ప్రజాసంఘాలలో డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగారు. ఆయన తిరుమలగిరి గ్రామ లో జన్మించిన లింగయ్య చిన్న వయసులోనే గ్రామంలో 1992 నుండి 94 వరకు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా, 95 నుండి 97 సంవత్సరం వరకు సిఐటియు తుంగతుర్తి డివిజన్ అధ్యక్షుడిగా, సిపిఎం పార్టీ తుంగతుర్తి డివిజన్ కమిటీ సభ్యునిగా 98 నుండి 99 వరకు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడిగా అనేక భూ పోరాటాలు ప్రజా సమస్యల కోసం నిరంతరం పనిచేస్తూ, పార్టీ బలోపేత్తనానికి కృషి చేసినాను నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలన్నిటిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోవటం కోసం ఆందోళన లు, ధర్నాలు ద్వారా అనేక పోరాటాల నిర్వహించినాను నేను 1982 సిపిఎం పార్టీ శాఖ సభ్యునిగా ఆనాటి నుండి ఈనాటి వరకు ఎర్రజెండా నా భుజాలపై మోస్తూ ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి ఆ సమస్యలన్నిటిని పరిష్కరించేంతవరకు నిరంతరం పోరాటాలు నిర్వహించానరు. అంతేకాదు 2002లో తిరుమలగిరి మండల కేంద్రంలో సుందరయ్య కాలనీలో గుడిసెలు వేయించి, కాలనీ ఏర్పాటు చేసి అనేక మంది పేద ప్రజలకు నివాసం ఏర్పాటు చేసి ఆ కాలనీవాసులకు 300 మందికి ఇంటి స్థల పట్టాలు ఇప్పించడం కూడా జరిగింది. ఆనాడు తెలుగుదేశ ప్రభుత్వం పేద ప్రజల కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూములను పేదలకు పెంచాలని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు వర్తింపచేయాలని సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరిగింది. జిల్లా ఏర్పాటు నుండి సూర్యాపేట జిల్లా జిఎంపిఎస్ అధ్యక్షునిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. వారి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా నాయకులకు గొర్రెల పెంపకం దారులకు అందరికీ ప్రత్యేకంగా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య !

## సంపాదకీయం...

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌ఓగా పూర్తి చేయాలని హైకోర్డు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్తు చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది.





మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్దత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల పక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల పక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

## బీజేపీ కిషన్ రెడ్డి మరియు లక్ష్మణ్ సహాయ సహకారాలతోజవహర్ నవోదయ విద్యాలయ మరియు కేంద్రీయ విద్యాలయలు ప్రారంభోత్సవం

### సూర్యాపేట జిల్లాకు రెండు ప్రముఖ విద్యాలయాలను ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటానన్న వంగవీటి శ్రీనివాసరావు

**అక్షిత న్యూస్ అనంతగిరి**



అనంతగిరి మండల కేంద్రంలో విలేఖర్ల సమావేశం లో వంగవీటి శ్రీనివాసరావు కోదాడ బీజేపీకేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ నల్లగొండ పార్లమెంటు కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ రెండు ప్రముఖ విద్యాలయాలు సూర్యాపేట జిల్లాకు మంజురుచేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.గత 10 సంవత్సరాల కృషి ఫలితంగా ప్రతిష్టాత్మక విద్యాలయాలను సాధించినందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వారన్నారు అదే రీతిగా సూర్యాపేట జిల్లాకు జవహర్ నవోదయ విద్యాలయ మరియూ కేంద్రీయ విద్యాలయం రెండుంటిని 2025-2026 విద్యా సంవత్సరానికి మంజూరు చేయనైనది. గత 10 సంవత్సరములు నిరంతర కృషి ఫలితంగా.ఈ సంవత్సరం అనుమతి ఇవ్వనైనది.కేంద్ర ప్రభుత్వం అదేశాలసారము సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ సంవత్సరానికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వేణుక గాలా రెడ్డి హాస్టల్ ను అద్దేకు తీసుకున్నారు వచ్చే మాసము మొదటి వారము లో అడ్మిషన్లు తీసుకోని తరగతులు ప్రారంభించబడుతుందని అన్నారు. త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయబడును. రెండు ప్రముఖ విద్యాలయాలు సూర్యాపేట జిల్లాకు మంజురుచేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటాను అని అన్నారు...5 వ తరగతి , 6 వ తరగతి విద్యార్ధిని విద్యార్ధులు కళాశాల ప్రధానోపాధ్యాయుడులను సంప్రదించగలరు అని వారు తెలియజేశారు.

## సమస్యలపై స్పందించకుంటే 30న ధర్నా

**జూడాల ప్రకటన**

**హైదరాబాద్, అక్షిత న్యూస్**

తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం టీ జూడాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. స్టైఫండ్ చెల్లింపులో జాప్యం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, బోధనా సిబ్బంది కొరత, స్కాలర్‌షిప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో ఆలస్యంపై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 నుంచి చేపట్టిన ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## “భూ కబ్జాదారుని పై కేసు నమోదు



### విలేకరులను అసభ్య పదజాలంతో దూషించడంతో డిసిపి కోటిరెడ్డికి ఫిర్యాదు..

### డిసిపి ఆదేశాలతో కేసు నమోదు చేసిన దుండిగల్ సిఐ సతీష్..

### రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి దర్జాగా గెస్ట్ హౌస్ నిర్మాణం

### నిమ్మకు నీరెత్తినట్లు రెవెన్యూ అధికారులు తీరు ..

### బాబు.తీరు మార్చుకో

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

కబ్జా దారుల ఆగడాలు మితి మీరాయి. ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు .. విలాస వంతమైన భవంతులు నిర్మించడం.. అది గుడా, బడా అనే సంబ ంధం కూడా లేకుండా కబ్జా చేయడం పరిపాటిగా మారింది. ఎవరైనా ఆక్షేపిస్తే దూషణలు, దాడులకు దిగడం. ఉన్నది ఉన్నటు ఉండదు కనికట్టులా కబ్జాలు, అక్రమాలపై అక్షర దండోరా మోగిస్తే కబ్జా దారుల నుంచి బెదిరింపులు. ఇదేం తీరు కబ్జాల బాబు. పేదల భూములు, ప్రభుత్వ భూములపై కన్నం వేసి కబ్జాలు



చేయడం పత్రికల్లో రాస్తే వాళ్లను బెదిరించడం సరైంది కాదు. పద్దతి మార్చుకో లేకుంటే తగు రీతిలో పర్యవసానం చవి చూడక తప్పదు.వర్కింగ్ జర్నలిస్ట్ ను అసభ్య పదజాలంతో దూషించిన సంఘటనలో ఓ భూ కబ్జాదారునిపై దుండిగల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయ్యింది.ఈ నెల 25న అక్షిత దినపత్రికతో పాటు పలు దిన పత్రికల్లో ప్రభుత్వ భూమిలో నిర్మించిన గెస్ట్ నిర్మాణంపై ప్రత్యేక కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో అదే రోజు ఓ దిన పత్రిక విలేకరిని ( అక్షిత జాతీయ దిన పత్రిక విలేకరిని కాదు) అసభ్య పదజాలంతో దూషించడంతో వీడియో వైరల్ అయ్యింది. ఈ సంఘటనతో భగ్గుమన్న తోటి విలేకరులు మంగళవారం మేడ్చల్ డిసిపి కోటిరెడ్డిని కలిసి వీడియో ఆధారంగా ఫిర్యాదు చేశారు. స్పందించిన డిసిపి కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలంటూ దుండిగల్ సిఐ సతీష్ కు ఆదేశాలు జారీచేశాడు.ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ నెల 26న క్రైం నంబర్.636.ఆర్డర్ సెక్షన్ 504.. 506 ఐపిసి కింద కేసు నమోదు చేసినట్లు దుండిగల్ సిఐ పి.సతీష్ తెలిపాడు...మరో విలేకరి పై బాచుపల్లి పీ.ఎస్ లోకేసు నమోదు అయినట్లు సమాచారం..



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# కేఎల్ రాహుల్ కమిట్మెంట్ అమోఘం..

**అక్షిత ప్రతినిధి :**

భారత దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెడ్ బాల్ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో కేఎల్ రాహుల్ జట్టులో సీనియర్ మోస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. తొలి టెస్టులో సీనియర్ గా తన టెంపర్ మెంట్ ను చూపించాడు. ఫస్ట్ ఇన్నింగ్స్ లో 42 పరుగులు చేసిన రాహుల్, రెండో టెస్టులో అద్భుత సెంచరీతో (137 రన్స్)తో అదరగొట్టాడు. అయితే ఇటీవలే బిడ్డకు తండ్రి అయిన రాహుల్.. ఇంగ్లాండ్ టూర్ ను స్కిప్ చేయకుండా, తన కమిట్మెంట్ ను చూపించాడు. ఈ మ్యాచ్ లో సినీయర్ ప్లేయర్ గా తన విలువేంటో చాటి చెప్పాడు. తాజాగా అతనిపై మాజీ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ హేమంగ్ బదానీ ప్రశంసలు కురిపించాడు. కమిట్మెంట్ విషయంలో రాహుల్ అద్భుతమైన వ్యక్తని పేర్కొన్నాడు. నిజానికి గత మార్చిలోనే రాహుల్ ఒక బిడ్డకు తండ్రి అయ్యాడని, ఐపీఎల్ ఆడుతూ, ఆ తర్వాత ఇంగ్లాండ్ టూర్ కు ముందుగానే వచ్చాడని బదానీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ తో మ్యాచ్ కు ముందు ఇంట్రా స్క్వాడ్ మధ్య జరిగిన గేమ్ లో నూ పార్టిసిపేట్ చేశాడని తెలిపాడు. కావాలనుకుంటే సీనియర్ ప్లేయర్ గా ఈ మ్యాచ్ ను స్కిప్ చేసి, నేరుగా తొలి టెస్టులోనే ఆడేవాడని, అయితే కమిట్మెంట్ తోనే తను జట్టుతో పాటే వచ్చాడని తెలిపాడు. ఇక గతేడాది బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఓపెనర్ గా ఆడి సత్తా చాటినప్పటి నుంచి, రాహుల్ ఇదే స్థానంలో ఆడుతున్నాడు. ఇప్పటివరకు తన బ్యాటింగ్ ఆర్డర్ పై స్పష్టత లేదు. అయితే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించడంతో తనకెంతో ఇష్టమైన ఓపెనింగ్ పొజిషన్ ను తను అస్వాదిస్తున్నాడు. ప్రస్తుత జట్టు యువరక్తంతో నిండి ఉందని, సీనియర్ ప్లేయర గా రాహుల్ వారికి మార్గదర్శకం చేస్తున్నాడని బదాని పేర్కొన్నాడు. కరుణ్ నాయర్ తప్ప మిగతా బ్యాటర్లు 30వ పడిలోపలే ఉన్నారని, ఇంగ్లాండ్ లో రాణించేందుకు అవసరమైన సలహాలు సూచనలు, మెళకువలు వారికి రాహుల్ నేర్పిస్తున్నట్లు చెప్పాడు. ఇస్తున్నాడని తెలిపాడు. మరోవైపు ఈ పర్యటనలో తొలి టెస్టులో రాహుల్ రాణించడంపై బదానీ ఆనందం వ్యక్తం చేశాడు.

# రెండో టెస్టులో బుమ్రా ఆడేది అనుమానం!!




**అక్షిత ప్రతినిధి :**

మూలిగే నక్క మీద తాటి పండు పడినట్లు అయింది టీమిండియా తాజా పరిస్థితి. ఇప్పటికే తొలి టెస్టులో ఓడిపోయన బాధలో ఉన్న భారత జట్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా సేవలు దూరం కానున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఐదు టెస్టుల సిరీస్ లో కేవలం మూడింటిలోనే తను ఆడించనున్నట్లు కోచ్ గౌతం గంభీర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తొలి టెస్టు తర్వాత రెండో టెస్టులో తను ఆడేది అనుమానంగా ఉందని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి. జూలై 2 న బర్మింగ్ హామ్ లో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే బుమ్రా ఆడకపోతే అతని స్థానంలో ఎవరు ఆడేది అనేదానిపై సంధిగ్ధం నెలకొంది. లెఫ్టార్మ్ పేసర్ అర్షదీప్ సింగ్, ఆకాశ్ దీప్ సింగ్ లలో ఒకరిని ఆడించే అవకాశముంది. ఇక తొలి టెస్టులో భారీగా పరుగులు సమర్పించుకున్న ప్రసిధ్ కృష్ణను కూడా పక్కన పెట్టే అవకాశముంది. ఇక ప్లేయింగ్ లెవన్ లో పలు మార్పులు ఉండే అవకాశమున్నట్లు సమాచారం. మూడో నెంబర్లో సాయి సుదర్శన్ కు బదులుగా కరుణ్ నాయర్ ను ఆడించడంతోపాటు పేస్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ ప్లేస్ లో తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డిని బరిలోకి దించవచ్చు. మరో బ్యాటర్ కావాలనుకుంటే సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ లో ఒకరిని ఆడించవచ్చు. తొలి టెస్టులో భారత బౌలర్లలో బుమ్రా మాత్రమే రాణించాడు. తొలి ఇన్నింగ్స్ లో ఐదు వికెట్లు తీసి ఇంగ్లాండ్ కు ముకుతాడు వేశాడు. తను చాలా ఎకానమీతో బౌలింగ్ చేసి ఇంగ్లాండ్ లో కాస్త కంగారూ పుట్టించాడు. తొలి టెస్టు ఓటమిలో ఉన్న టీమిండియాకు బుమ్రాను రెండో టెస్టులో ఆడించాలని మాజీలు సూచిస్తున్నారు. బర్మింగ్ హామ్ లో బుమ్రా ఆడకపోతే చాలా కష్టమని, ఒకవేళ ఆ టెస్టులో ఓడిపోతే 2-0తో వెనుకంజలో ఉండి, పుంజుకోవడం కష్టమని వ్యాఖ్యానించాడు. రెండో టెస్టుకు, తొలి టెస్టుకు మధ్య గ్యాప్ వారానికపైగా ఉండటంతో బుమ్రాను ఆడిస్తే మంచిదని పేర్కొన్నాడు. కావాలంటే వ్యవధి తక్కువగా ఉన్న మూడో టెస్టును బుమ్రా స్కిప్ చేస్తే సరిపోతుందని తెలిపాడు. మరోవైపు ఐదు టెస్టులను ఆడించాలని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయపడగా, గంభీర్ దాన్ని కొట్టిపారేశాడు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా బుమ్రాను మూడు టెస్టులు మాత్రమే ఆడిస్తామని నిర్ణయమైపోయిందని, ఇప్పుడు దాన్ని మార్చే అవకాశం లేదని తెలిపాడు. మున్ముందు చాలా క్రికెట్ ఆడాల్సి ఉండటంతో బుమ్రా సేవలు అవసరమని వివరణ ఇచ్చాడు. ఏదేమైనా ఇంకా ఆరు రోజుల సమయం ఉండటంతో బుమ్రా రెండో టెస్టు ఆడటంపై ఉత్కంఠ నెలకొంది.




# కదంతొక్కిన సూచీలు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## సెన్సెక్స్ 700, నిఫ్టీ 200 పాయింట్ల లాభం

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలకు తోడు ఇరాన్-ఇజ్రాయిల్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. ఫలితంగా దేశీయ మార్కెట్లు వరుసగా రెండోరోజు బుధవారం కూడా సూచీలు ఒక్క శాతం వరకు ఎగిశాయి. లాభాల్లో ప్రారంభమైన సూచీలు చివరివరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఒక దశలో 750 పాయింట్లకు పైగా ఎగబాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 700.40 పాయింట్లు అందుకొని 82,755.51 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 200.40 పాయింట్లు అందుకొని 25,244.75 వద్ద స్థిరపడింది. అమెరికా సూచీలు భారీగా లాభపడటం దేశీయ మార్కెట్లకు కలిసొచ్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. చమురు రిటైల్ అవుట్‌లెట్లను ఏర్పాటు చేయడానికి దేశీయ పారిశ్రామిక దిగ్గజాలు ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీలు చేతులు కలపడం కూడా మార్కెట్లో సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందన్నారు.

టైటాన్ 3.61 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు రెండు శాతానికి పైగబాగా బలపడ్డాయి. అలాగే ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, టీసీఎస్, పవర్‌గ్రిడ్, హెచ్‌సీఎల్, ఎటర్నల్, అల్ట్రాటెక్, బజాజ్ ఫైనాన్స్, మారుతి, రిలయన్స్, టాటా స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌యూఎల్, ఎస్బీఐ, సన్‌ఫార్మా, ఐటీసీ, ఎల్‌అండ్‌టీ, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ షేర్లు లాభాల్లో ముగిశాయి. యాక్సిస్ బ్యాంక్, కొటక్ బ్యాంక్, బీఈఎల్ షేర్లు మాత్రం నష్టపోయాయి.




## మ్యూల్ ఖాతాలపై సీబీఐ ఉక్కుపాదం

**న్యూఢిల్లీ**

సైబర్ నేరాలపై సీబీఐ ఉక్కుపాదం మోపింది. దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలన అరికట్టడానికి సీబీఐ ఏకంగా 42 ప్రదేశాల్లో గురువారం దాడులు నిర్వహించింది. ఆపరేషన్ చక్ర-వీ పేరుతో నిర్వహించిన ఈ దాడులు మొత్తం 5 రాష్ట్రాల్లోని 42 ప్రదేశాల్లో నిర్వహించిన దాడుల్లో 9 మందిని అరెస్ట్ చేసింది. వీరిలో ఏజెంట్లు, అగ్రిగ్రేటర్లు, ఖాతాదారులు, బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఉన్నారు. యూపీఐ ద్వారా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్నట్టు గుర్తించి వీరిని అదుపులోకి తీసుకున్నట్టు సీబీఐ వర్గాలు వెల్లడించాయి. దేశవ్యాప్తంగా దాదాపు 700 బ్యాంకు శాఖల పరిధిలోని 8.5 లక్షల మ్యూల్ ఖాతా ల ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నట్టు నిఘా వర్గాల సమాచారంతో ఈ దాడులు చేపట్టినట్టు సీబీఐ వర్గాలు వెల్లడించాయి.

### మ్యూల్ ఖాతాలంటే?

నేరాలు, కుంభకోణాలు, మోసాలు, ఇతర అక్రమ మార్గాల్లో సొత్తును దోచుకున్నవారు దర్యాప్తు సంస్థలకు చిక్కకుండా అక్రమ లావాదేవీలు, మనీ లాండరింగ్ కార్యకలాపాలు చేయడానికి అనామికుల పేరిట బ్యాంక్ ఖాతాలు తెరుస్తుంటారు. అక్రమ సొత్తును అందులోకి మళ్లిస్తుంటారు. సైబర్ నేరగాళ్లు వారు కొల్లగొట్టిన నగదును మళ్లించేందుకు మ్యూల్ ఖాతాల్ని వినియోగిస్తుంటారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి అక్షిత ప్రతినిధి

మండలంలోని తిరుమలయపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వంగాల మణెమ్మ, కొండూరు గ్రామానికి చెందిన రామారావు సామేలు, రామారపు రాములు, కొలన్ పల్లి గ్రామానికి చెందిన తోట రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం వారి స్వగృహాలకు వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తిరుమలయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ల్యాదెల్లా ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్లో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా అతని వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహా నాయక్ , మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, కొండూరు మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్యాకుమారిలో కుండపోత వర్షం

చెన్నై, అక్షిత ప్రతినిధి

తమిళనాడు కన్యాకుమారి జిల్లాలో గురువారం రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. మీనాక్షిపురం రోడ్డు, కోట్టార్ రోడ్డు, అసంబు రోడ్డు తదితర రహదారులలో మోకాలి లోతున నీరు ప్రవహించింది. విద్యార్థులు గొడుగులు పట్టుకుని వెళ్లారు. సుశీంద్రం, అంజుగ్రామం, మయిలాడి, కొట్టారమ్ తదితర ప్రాంతాల్లోనూ చెదురుముదురుగా వర్షాలు కురిశాయి. కాళికేశం, గిరిప్పారై ప్రాంతాల్లో వరద పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పేచ్చిపారై, పెరుంజాని, సిట్రారు జలాశయాల పరివాహక ప్రాంతాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. పేచ్చిపారై డ్యాంలో గురువారం ఉదయం నీటిమట్టం 44.21 అడుగులకు చేరింది. డ్యాంలో సెకనుకు 1285 ఘనపుటడుగుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి సెకను 753 ఘనపుటడుగుల చొప్పున దిగువకు వదులుతున్నారు. పెరుంజాని డ్యాంలోను నీటిమట్టం 69.45 అడుగులకు పెరిగింది. డ్యాంలోకి సెకనుకు 900 ఘనపుటడుగుల చొప్పున జలాలు ప్రవేశిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల కాళికేశం, గిరిప్పారై, తడింగారోహణం ప్రాంతాల్లోని రబ్బరు తోటల్లో అడుగులోతున నీరు ప్రవహిస్తోంది. దీనితో రబ్బరు కోత పనులు ఆగిపోయాయి.

# ఖమేనీని అంతమొందించాలని అనుకున్నాం

## ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కాట్జ్ సంచలన ప్రకటన

టెల్అవీవ్, అక్షిత ప్రతినిధి

ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో 12 రోజులుగా సాగిన యుద్ధానికి తెరపడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఈ యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతమొందించాలనుకున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. అయన కోసం తీవ్రంగా గాలించినట్లు తెలిపింది. అయితే, ఖమేనీ అత్యంత సురక్షితమైన బంగర్‌లోకి వెళ్లిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైనట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తాజాగా తెలిపారు. ఓ పబ్లిక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాట్జ్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయాలనుకున్నాం. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశాం. కానీ, అతను అత్యంత సురక్షితమైన ప్రాంతానికి వెళ్లిపోవడంతో మా కార్యాచరణకు అవకాశం లేకుండాపోయింది. ఆయన మాకు అందుబాటులో ఉండి ఉంటే.. బయటకు తెచ్చే వాళ్లం. ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం' అని కాట్జ్ పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని పార్లమెంటులో లేవనెత్తుతా

## కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలు కెళ్లాల్సిందే: కొండా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలుకు వెళ్లాల్సిందేనని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ నేరం తక్కువ చేసి చూడరాదన్నారు. ట్యాపింగ్ పై ఫిర్యాదు చేసినందుకే తనపై తప్పుడు కేసులు పెట్టారని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లాలన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేందుకు అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలన్నారు. 'ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి. గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయ్యింది. దీనిపై గతంలోనూ నేను ఫిర్యాదు చేశాను' అని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అధికారులు కూడా గుర్తించారు. సీడీఆర్ లిస్టులో ఆయన నంబర్ ఉన్నట్లు సిట్ తెలిపింది.



# గర్భిణీలకు చేయూత





మిర్యాలగూడ జూన్ 27 అక్షిత ప్రతినిధి:

గర్భిణీలు అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. ప్రాజెక్ట్ పరిధి ఇస్లాంపురం సెక్టార్ లోనీ సుభాష్ నగర్–2లో శుక్రవారం సీమంతం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ మమత మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు చేయించుకొని ప్రతిరోజు కేంద్రంలో నిర్వహించే ఆరోగ్యలక్ష్మి భోజనాలకు హాజరై అనుబంధాహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతినెల ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ గర్భం ధరించిన రోజు నుండి ప్రసవమయ్యే వరకు ఒక గర్భిణి 12 కేజీల బరువు పెరగాలని ఐరన్ టాబ్లెటు వేసుకుంటూ హిమోగ్లోబిన్ 12 శాతం ఉండేలా చూసుకోవాలని సాధారణ ప్రసవమయ్యే విధంగా తయారవ్వాలని, ప్రసవమైన నాటి నుండి బిడ్డకు 6నెలల వరకు ఎటువంటి పానీయాలు ఇవ్వకూడదన్నారు. కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 7వ నెల నుండి అనుబంధ ఆహారం అందిస్తూ 2సంవత్సరాల వరకు బిడ్డకు తల్లి పాలు కొనసాగించించాలని వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కె.నాగమణి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ టి.కవిత, అంగన్వాడీ టీచర్స్ చి.హెచ్ నర్మద, ఎ.చిన్నమ్మ పి.లత, ఆశ వర్కర్ అనిత, గర్భిణీలు కిషోర బాలికలు పెద్దలు పాల్గొన్నారు.

# మాచనపల్లి, గోపాలపురం గ్రామాలలో లోన్ రికవరీ డ్రైవ్





## ఏపీఎం బాషపాక చంద్రశేఖర్

అక్షితన్యూస్,మాడ్గులపల్లి:

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి ఆదేశాల మేరకు శుక్ర వారం మాడ్గులపల్లి మండలం లోని మాచనపల్లి,గోపాపురం గ్రామ మహిళాసంఘాలలో స్త్రీ నిధి ఓవర్ డ్యూ రికవరీ కోసం ప్రత్యేక రికవరీ డ్రైవ్ ను నిర్వహించడం జరిగిందని ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ తెలిపారు. శ్రీనిధి నుండి ఋణం పొంది బకాయిపడిన మహిళా సంఘాల సభ్యుల ఇంటింటికి తిరిగి డోర్ లోన్ రికవరీ చేయగా మాచనపల్లి గ్రామసంఘంలో రూ. 1,94,600, గోపాలపురం గ్రామ సంఘంలో రూ. 2,44,313 బకాయిపడిన మహిళా సంఘాల సభ్యుల నుండి రికవరీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన సంఘాల మహిళలు బుధవారం నిర్వహించే రికవరీ డ్రైవ్ లో చెల్లిస్తామని కమిట్మెంట్ ఇచ్చినట్లు అయన తెలిపారు.ఈసందర్భంగా లిఏపీఎం బాషపాక చంద్రశేఖర్ మాట్లాడుతూ లోన్ రికవరీ,స్త్రీ నిధి,బ్యాంకు ఋణం సిఐఎఫ్ ఋణం, పిఎంఎఫ్ఎంఈ సిఐఎఫ్ ఋణం కొరకు జిల్లాలో ప్రతి బుధ, శుక్ర వారాలలో నల్లగొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి ఆదేశానుసారం ప్రత్యేక రికవరీ డ్రైవ్ నిర్వహిస్తు న్నట్లు అందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో లోన్ రికవరీ డ్రైవ్ నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. స్త్రీ నిధి బకాయి రూ. 4,98,913, మరియు సిఐఎఫ్ బకాయి రూ. 10,000, మొత్తం రూ. 5,08,913 వసూలు చేసి ట్రాన్స్ఫర్ పెట్టినట్లు ఏపీఎం తెలిపారు. ఓవర్ డ్యూ అమౌంట్ ఉన్న ప్రతి సంఘం సభ్యురాలు సకాలంలో చెల్లించి స్త్రీ నిధి ద్వారా గ్రామంలోనే విరివిగా ఋణాలు పొందాలని కోరారు.ఈ రికవరీ డ్రైవ్ లో సీసీ లు స్వాగత్ రావు,నాగయ్య,టి.సైదులు స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ ఉమామహేశ్వరి గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు,విఓఏ లు అరుణ మహేందర్, పార్వతమ్మ,సోమయ్య ,మీన,శంకర్,జ్యోతి,శంషు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మెడకు బిసి రిజర్వేషన్ల ఉచ్చు

## అమలు చేయడం ఎలా అన్నదే ప్రధాన సమస్య

## పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా చర్చలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి

స్థానిక ఎన్నికలు మూడు నెలల్లోగా నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశించడంతో బిసి రిజర్వేషన్లు లేకుండా ముందుకు వెళ్లడం కుదరని పనిగా కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కుటగణన చేశామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వానికి అమలు పెద్ద సవాల్ కానుంది. కేంద్రం అమలు చేయకుండా బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పార్టీపరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నది. దీనిని మిగతా పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది కూడా ముఖ్యమే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నారని సమచారం. కు ఈ మేరకు కాగ్రెస్ శ్రేణులు కూడా సంకేతాలిచ్చారు. మరోవైపు హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై త్వరలోనే పీసీసీ స్థాయిలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రిజర్వేషన్ల ఖరారుకు హైకోర్టును సర్కారు నెల రోజులు, ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు ఈసీ రెండు నెలల సమయం అడిగాయి. దీనిని దృష్టిలో ఉంచుకొనే స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు 3 నెలల గడువును నిర్దేశించింది. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ బీసీ బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం రాకున్నా.. నేరుగా రిజర్వేషన్లు ప్రకటిస్తే కోర్టులు అడ్డుకున్నా.. నెలరోజుల గడువు మించిపోయే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి చేయడం, కాదనుకుంటే నేరుగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 22 నుంచి 23 శాతం చట్టపరంగా, మరో 20 శాతం పార్టీపరంగా జనరల్ స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని భావిస్తున్నట్లు సాచారం. 42 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తే అనివార్యంగా మిగిలిన పార్టీలు కూడా బీసీలకు అదేస్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా తాము అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, తర్వాత కేంద్రంపై ఒత్తిడి కొనసాగించవచ్చనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా కనిపిస్తున్నది. అయితే ఇది ఎలా సాధ్యమన్నది కూడా ప్రశ్నే. పార్టీ కూడా దీనిపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# ఫోన్ ట్యాపింగ్‌లో వాంగ్మూలం నమోదు

## సిట్ ముందు వివరణ ఇచ్చిన కామారెడ్డి కాంగ్రెస్ నేత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి

:ఫోన్ ట్యాపింగ్ కేసులో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు దేవరాజు గౌడ్ సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. 2023 ఎన్నికల సమయంలో దేవరాజు గౌడ్ ఫోన్ ట్యాప్ అయ్యింది. దీంతో సిట్ అధికారుల నుంచి సమాచారం అందడంతో వాంగ్మూలం ఇచ్చేందుకు శుక్రవారం జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయనికి దేవరాజు వచ్చారు. కాంగ్రెస్ నేత నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం దేవరాజు మీడియాతో మాట్లాడారు.సిట్ పిలుపు మేరకు వాంగ్మూలం ఇవ్వడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. 2023 ఎలక్షన్ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా నుంచి పోటీ చేశారని... అదే సమయంలో తాను కూడా ఆ జిల్లా గెలుపు బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. తమ ప్రణాళికలు తెలుసుకునేందుకే ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో తన ఇంటిలో అక్రమంగా సోదాలు చేశారని అన్నారు. ఎలక్షన్ టైమ్‌లో తన ఫోన్ ట్యాప్ అయినట్టు అనుమానం వచ్చిందని చెప్పుకొచ్చారు. ఆ టైంలో తనతో పాటు కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసి ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు వ్యక్తుల్ని గుర్తించి శిక్షించాలని దేవరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మరోవైపు చేవెళ్ల ఎంపీ, బీజేపీ నేత కొండ విశ్వేశ్వర్ రెడ్డి కూడా సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. 2023 నవంబర్‌లో ఎంపీ ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు.. వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా సమాచారం అందజేశారు. ఉదయం ఎంపీ.. సిట్ కార్యాలయానికి రాగా.. ఆయన స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. మునగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులు చూపించారని.. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్‌ట్యాప్ అయినట్లు కన్ఫామ్ అయ్యిందని ఎంపీ కొండ విశ్వేశ్వర రెడ్డి వెల్లడించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA






# ప్రేక్షకుల ముందుకు కన్నప్ప

## అద్భుతమైన చిత్రం అంటూ నిర్మాత కోన వెంకట్ కితాబు

మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'కన్నప్ప' జూన్ 27న శుక్రవారం ప్రేక్షకుల ముందుకురానుంది. భారీ తారాగణంతో రూపొందిన ఈ చిత్రంపై మంచు విష్ణు, మోహన్‌బాబులు భారీ ఆశలు పెట్టుకున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ నేటి తరానికి సందేశాత్మకం కావాలన్న ఆలోచనతో నిర్మించారు. ఇదిలావుంటే టాలీవుడ్ నిర్మాత కోన వెంకట్ రివ్యూ ఇచ్చారు. సినిమా కంటెంట్ తననెంతో ఆకట్టుకుందని పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' ముందుగానే చూడడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా కంటెంట్ ఆసక్తికరంగా ఉంది. ఇందులో ఆశ్చర్యపరిచే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. చివరి అరగంట ప్రేక్షకులు మంత్ర ముగ్ధులవుతారు. ప్రభాస్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. చివరి 20 నిమిషాల్లో విష్ణు అద్భుతంగా నటించారు. ప్రేక్షకులంతా ఆయన నటన గురించి కచ్చితంగా మాట్లాడుకుంటారు. ఎన్నో సంవత్సరాల




తర్వాత మోహన్‌బాబు కూడా అందరికీ గుర్తుండిపోయే పాత్రలో కనిపించారు. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని.. ఈ కష్ట సమయంలో ఇండస్ట్రీకి మరిన్ని లాభాలు అందిస్తుందని ఆశిస్తున్నా' అని పోస్ట్ పెట్టారు. విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా సిద్ధమైంది. దాదాపు పదేళ్లుగా ఆయన దీనికోసం వర్క్ చేశారు. ముకేశ్ కుమార్‌సింగ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆయన టైటిల్ పాత్ర పోషించగా.. రుద్రగా ప్రభాస్, కిరాతగా మోహన్‌లాల్, శివుడిగా అక్షయ్‌కుమార్, పార్వతిగా కాజల్ అగర్వాల్ నటించారు. భారీ బ్జడెట్‌తో మోహన్‌బాబు దీన్ని నిర్మించారు. ఇందులో ఆయన మహదేవశాస్త్రిగా ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. 182 నిమిషాలు అంటే 3 గంటల 2 నిమిషాలు రన్‌టైమ్‌తో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.



# శరరవేగంగా పెద్ద షూటింగ్

## త్వరలో జాయిన్ కానున్న జాన్వీ



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమా పెద్ది. మైత్రీ మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించగా సుకుమార్ రైటింగ్స్ తో కలిసి వృద్ధి సినిమాస్ బ్యానర్ పై సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. స్పోర్ట్స్ ప్రధాన అంశంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను బుచ్చి బాబు భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటిస్తోంది. ఆ మధ్య రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ గ్లిమ్స్ ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో చెప్పక్కర్లేదు. మరోవైపు ఈ సినిమా షూటింగ్ ను చక చక చేసేస్తున్నారు. కొంత కాలంగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్స్ మధ్య యాక్షన్ సీన్స్ ఫినిష్ చేసారు. అలాగే టాకీ పోర్షన్ సీన్స్ కూడా చేస్తున్నారు. హీరోయిన్ జాన్వీ కపూర్ జూలై 12న పెద్ది షూటింగ్‌లో తిరిగి జాయిన్ కానుంది. ఆ సమయంలో జాన్వీపై కొన్ని కీలకమైన రొమాంటిక్ సన్నివేశాలు మరియు రెండు పాటలను షూట్ చేయబోతున్నారు. ఇంకా దాదాపు 40 రోజుల చిత్రీకరణ మిగిలి ఉంది. హైదరాబాద్ లో షూటింగ్ ముగించి ఈ నెలాఖరు నుంచి డిల్లీలో షూటింగ్ చేసేందుకు షెడ్యూల్ ఎ÷–లాన్ చేసారు. దాదాపు ఓ ఒక వారం పాటు అక్కడ కీలక సీన్స్ తీయబోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్సీ 16కి సంబంధించిన వర్క్ మొత్తం ఆగస్టు లోపు ఫినిష్ చేయాలని టా÷–గ్గ÷ట్‌గా పెట్టుకున్నారట. ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న పెద్ది 2026 మార్చి 27 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది.

# సరైన భాగస్వామి కోసం వెయిటింగ్


## ప్రస్తుతానికి ఒంటరినే అంటున్న దంగల్ బ్యూటీ

నటుడు విజయ్ వర్మ, 'దంగల్' బ్యూటీ ఫాతిమా సనాషేక్ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఫాతిమా పరోక్షంగా స్పందించారు. తాను ఇంకా సరైన భాగస్వామిని పొందలేదని, సింగిల్‌గానే ఉన్నట్లు చెప్పారు. ఆర్.మాధవన్, ఫాతిమా సనాషేక్ నటించిన చిత్రం 'ఆప్ జైసా కోయి' వివేక్ సోని దర్శకత్వంలో ప్రేమకథగా రూపొందింది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం ఇటీవల ముంబయిలో జరిగింది. ఇందులో పాల్గొన్న ఆమె ప్రేమ, రొమాన్స్ గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'ఒకరినొకరు గౌరవించుకోవడం.. ఇష్టాయిష్టాలను పంచుకోవడంలోనే నిజమైన ప్రేమ దాగి ఉంటుంది. అదే విధంగా కొన్ని విషయాల్లో సర్దుకుపోవాల్సి ఉంటుంది. అలా చేసినప్పుడే బంధాలనేవి సజావుగా సాగుతాయి' అని ఆమె చెప్పారు.



# ఎన్టీఆర్ చేతిలో మురుగ ది లార్డ్ బుక్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ అనే ప్రాజెక్ట్ చేస్తున్న తారక్ బాలీవుడ్ నుంచి వార్ 2 ని విడుదలకు సిద్ధం చేశాడు. ఈ చిత్రం ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే తాజాగా ఎన్టీఆర్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా.. ఆయన చేతిలో ఉన్న ఒక పుస్తకం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎయిర్‌పోర్ట్ నుంచి తారక్ వెళుతుంటే అతడి చేతిలో ఆనంద్ బాలసుబ్రహ్మణ్యం రచించిన 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్ అనే పుస్తకం కనిపించింది. తారక్ తన తదుపరి చిత్రం త్రివిక్రమ్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో రానుండగా.. మురుగన్ కథతో రాబోతుంది. దీంతో ఈ సుబ్రహ్మణ్యుడి గురించి తెలుసుకుంటున్నాడు తారక్.




# హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

## అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి

## ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు

## ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి






సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :

హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహాకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శు క్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. ఇప్పుడు పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేస్తున్నారు..త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తాం. మీరు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము అంత అండగా ఉంటాం. రాష్టాన్ని విడగొట్టి హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క వార్డు మెంబర్ కూడా లేరు. తెలంగాణ కోసం సోనియా గాంధీ అక్కడ పార్టీని త్యాగం చేశారు. హుస్నాబాద్‌లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేవి చాలా ఉన్నాయి. మేము అంతా అండగా ఉంటాం. వచ్చే ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్‌కి లక్ష ఓట్ల మెజారిటీ రావాలి. దాదాపు 15 కిలోమీటర్లు ర్యాలీ చేసిన మీకు ధన్యవాదాలు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడం.. ఫారెస్ట్ అనుమతులు అయిపోయాయి... కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయి. బండి సంజయ్ హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకాలేకపోతున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సహకరిస్తారని ఆశిస్తున్నాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.






హుస్నాబాద్‌ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి అండగా ఉంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తమ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ లాంటివి ,ఇందిరమ్మ ఇళ్లు , ఎన్నికల కోసం బీఆర్ఎస్ హయాంలో వదిలేసిన ప్రతి పనిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ప్రాజెక్ట్‌లు ఉన్న జిల్లా ఇక్కడికి ఇన్‌చార్జి మంత్రిగా వచ్చానని తెలిపారు. తమ ప్రభుత్వానికి ఇబ్బంది అయిన నిన్నటి వరకు రూ.40 వేల కోట్లు రైతులకు ఇచ్చామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 'వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం. అధికారం కోల్పోయిన వారు మమ్మల్ని విమర్శిస్తే అర్థం లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నాం. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం. ఎకరాకు లక్ష రూపాయల దిగుబడి వచ్చే పంట ఆయిల్ ఫామ్. కోతులకు వర్షాలకు నష్టం జరిగే పంట కాదు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదు అన్ని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి. ఆయిల్ ఫామ్ ఎకరాకు రూ.50 వేలు అంతర పంటలకు డబ్బులు ఇస్తున్నాం.ఆయిల్ ఫామ్‌కి దిగుబడి వచ్చేలా చేస్తాం. హార్టికల్చర్ పంటలు పండించండి.. మా ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది. పొన్నం ప్రభాకర్ అందరిని శాసించే మంత్రి. పొన్నంకు కేంద్ర పెద్దలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజ్, గౌరవెల్లి ప్రాజెక్ట్‌లు మాత్రమే కాదు. ఇక్కడి ప్రజలు అడిగిన పనులు మూడేళ్లలో పూర్తి చేస్తాం. మంత్రి పొన్నం బడుగు వర్గాలకు ఆదర్శంగా ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.




## రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

### ఆర్ఎస్ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్

న్యూఢిల్లీ,

రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను తీసేయాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి కారణమయ్యాయి. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ఈ పదాలను కొనసాగించడంపై చర్చకు పిలుపునిచ్చిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్లీ తొలగిపోయింది.' అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాజ్యాంగం వారికి కోపం తెప్పిస్తుంది ఎందుకంటే అది సమానత్వం, లౌకికవాదం మరియు న్యాయం గురించి మాట్లాడుతుంది. రాజ్యాంగాన్ని కోరుకోవడం లేదు? వారికి మనుస్మృతి కావాలి.' అని ట్వీట్ చేశారు. 'వారు అణగారిన మరియు పేదల హక్కులను తొలగించి వారిని మళ్ళీ బానిసలుగా చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా. ఆర్ఎస్ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలి. మేము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వము' అని అన్నారు. 1976లో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే డిమాండ్ చేశారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమ్జర్గ÷న్సీ గురించి ఆయన విమర్శలు చేశారు.

## ఒకే కుటుంబంలో ఆరుగురి హత్య కేసు

### హంతకుడు అప్పలరాజుకు మరణశిక్ష విధింపు

విశాఖపట్టణం,

విశాఖపట్నంలో సంచలనం రేకెత్తించిన ఆరు హత్యల కేసులో ఎట్టకేలకు సెన్సషనల్ తీర్పు వెలువరించింది. 2021 ఏప్రిల్ 15వ తేదీన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జుత్తాడ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురుని అప్పలరాజు అనే వ్యక్తి అతి దారుణంగా నరికి చంపాడు.. పాత పగలు, కుటుంబ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ ఘటన అప్పట్లో సంచలనంగా మారింది.. అయితే, నాలుగేళ్ల తర్వాత నిందితుడు అప్పలరాజుకు మరణశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది విశాఖ సెషన్స్ కోర్టు.. నిందితుడు అప్పలరాజుకు మరణశిక్ష విధించడంతో మృతుల కుటుంబ సభ్యులు ఎట్టకేలకు న్యాయం దక్కిందని తెలిపారు.. ఒకే కుటుంబంలో ఆరుగురిని 2021లో హత్య చేశాడు బత్తిన అప్పలరాజు.. అప్పట్లో ఈ హత్యాకాండ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. నిందితుడు బత్తిన అప్పలరాజు.. బమ్మిడి రమణ కుటుంబానికి చెందిన ఆరుగురిని అత్యంత కిరాతకంగా నరికి చంపాడు. మరోవైపు, 2018లో తన కుమార్తెపై విజయ్.. లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, మత్తు మందు కలిపిన పానీయాలు ఇచ్చి ఆమెను మోసం చేశాడని.. అఘాయిత్యానికి పాల్పడ్డాడని.. అంతటితో ఆగకుండా వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేశాడంటూ అప్పలరాజు కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో, కేసు నమోదు చేసిన పోలీసులు విజయ్‌ను అరెస్టు చేశారు. కేసు విచారణ సాగుతోన్న సమయంలో.. తన కుమార్తె జీవితం నాశనం కావడానికి, ఊళ్లో తన పరువు పోవడానికి బమ్మిడి రమణ కుటుంబమే కారణమని రగిలిపోయిన అప్పల రాజు.. ఎలాగైనా ఆ కుటుంబంపై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నాడు.. ఈ క్రమంలో ఏప్రిల్ 15న విజయ్ అత్త అల్లు రమాదేవి, విజయ్ భార్య బొమ్మిడి ఉషారాణి, ఆమె ఇద్దరు పిల్లలు ఉదయనందన్, రిషితను కిరాతకంగా హత్య చేశాడు. విజయ్ మేనత్త నెక్కళ్ల అరుణ, విజయ్ తండ్రి బమ్మిడి రమణ ఇలా వరుబెట్టి అందరినీ అత్యంత కిరాతకంగా హత్య చేశాడు..

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

మేడ్చల్, అక్షిత బ్యూరో :



దుండిగల్ మున్సిపల్ పరిధి.రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపేట్ లో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే గీతాంజలి స్కూల్లో చదివే అభిమన్న రెడ్డి (6) బాబుని వాళ్ళ అమ్మ స్కూటీ మీద తీసుకొని వస్తుండగా టిప్పర్ కింద పడి బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు మల్లంపేటలోని ఆకాశ లేఅవుట్, నివాసం ఉంటున్నారని గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్లో ఒకటో తరగతి చదువుతున్నాడు బాబుని స్కూటీపై ఎక్కించుకుని ఇంటి నుండి బయలుదేరి మార్గమధ్యంలో పల్లవి స్కూల్ జంక్షన్ దగ్గరికి చేరుకొనగా స్కూటీని టిప్పరు ఢీకొట్టడంతో బాలుడు అక్కడికక్కడే మరణించాడు టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదు చేశామని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు..

## బీసీ నాయకులను రాజకీయంగా నియంత్రించేందుకు కుట్రలు

### మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు మధు

అక్షిత న్యూస్, వేములపల్లి:



మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆధారాభిమనలను పొందుతూ రాజకియంగా ఎదుగుతున్న బీసీ నాయకుల ఎదుగుదలను చూసి జీర్ణించుకోలేని కొందరు అగ్రకుల నాయకులు బీసీలను రాజకీయంగా నియంత్రించేందుకు కుట్రలు కుట్రలు చేయడం తగదని వేములపల్లి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు నాగవెల్లి మధు అన్నారు. శనివారం స్థానికంగా అయన మీడియా తో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల జనాభా ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామనే ప్రభుత్వ నిర్ణయంతో మండలంలోనికొంతమందిఅగ్రకులాలకు చెందిన నాయకుల అధికార పీటలకు బీటలు పడుతాయని భయంతో పనిగట్టుకుని బీసీ నాయకులపై అనేక రకాలుగా కుట్రలు కుతంత్రాలు చేస్తున్నా రన్నారు.నాలుగు రోజుల క్రితం మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పేరెల్లి నాగేష్ గ్రామంలోని మహిళకు నడుమ వ్యక్తిగతంగ జరిగిన చిన్నపాటి తగువును సాకుగా చేసుకొని కావాలని కొంత మంది అగ్రకులాలకు చెందిన నాయకులు రాజకియంగ నాగేష్ ఎదుగుదలను నియంత్రిం చాలనుకోవడం అవివేకమన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నగేష్ పై నిరాధారణ ఆరోపణలు చేసి రాజకీయంగా ఎదగకుండా చేయాలని చూస్తే బీసీ సమాజం ఊరుకునేది లేదని అందరం సంఘటితమై అగ్రకులాల నాయకుల కుట్రలు కుతంత్రాలను ఎండగడ తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు నాగవెల్లి నగేష్,నాగవెల్లి శంకర్,నాగవెల్లి రవీందర్,నాగవెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## తెలంగాణ దిక్సూచి

శనివారం, 28 జూన్ 2025 | పేజీలు : 8

## రోడ్డెక్కిన తెలంగాణ ఉద్యమకారులు




వార్త 8లో

# నాణ్యతతో ధాన్యాన్ని తేవాలి



## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వ్యవసాయ సీజన్లో ధాన్యం పండించిన రైతులకు ఎదురయ్యే ప్రధాన సమస్య దాన్యం లో తేమ శాతం ఎక్కువగా ఉండడం, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులు పొందేందుకు అవకాశం ఉంటుంది. అవగాహన లోపం , ధాన్యం వెంటనే మార్కెట్ కు తరలించాలనే ఆత్రుతతో రైతులు పంట కొత తర్వాత ధాన్యాన్ని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించడం వల్ల తేమశాతం ఎక్కువగా ఉండడం వల్ల ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్న విషయం తెలిసిందే. దీనివల్ల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో రోజుల తరబడి ఉంచి ఆరబెట్టాల్సి రావడం, ఈ సమయంలో వర్షం కురిస్తే తిరిగి ధాన్యం తడవడం ,ఇటు రైతులు, అటు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, ప్రభుత్వం అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయాన్ని మనం చూస్తున్న విషయమే. ఈ సమస్యలన్నింటిని అధిగమించేందుకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అత్యంత నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన దాన్యం ఆరబెట్టే కొత్త యంత్రాలను కొనుగోలు చేస్తున్నది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా యంత్రాంగం ...మిగతా 2లో



## పున్నయ్య మృతి పార్టీకి తీరని లోటు

వార్త 8లో



## ప్లాస్టిక్ వద్దు జ్యూట్ బ్యాగులే ముద్దు

వార్త 8లో

## రికవరి శాతాన్ని పెంచాలి

### సుధీర్ బాబు ఐపిఎస్



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఆదిభట్ల పోలీస్ స్టేషన్ను శుక్రవారం రోజు సందర్శించడం జరిగింది. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, దొంగతనం కేసులో రికవరీ శాతాన్ని పెంచాలని, మాదక ద్రవ్యాల కేసులో సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలని, ఎన్ బి డబ్ల్యూ కేసులు అన్ని త్వరగతిన పూర్తి చేయాలని, పాత కేసుల దర్యాప్తు త్వ రగా పూర్తి చేయాలని ఆయన సూచించారు.

# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనుల పనితీరుపై అసంతృప్తి

## ఇరిగేషన్ మంత్రి -ఉత్తమ్ కుమార్ రెడ్డి




వార్త 2లో



## ఉత్పత్తులపై స్టిక్కర్స్ వేయాలి

వార్త 8లో

# నాణ్యతతో ధాన్యాన్ని తేవాలి

(మొదటి పేజీ తరువాయి)

2 మొబైల్ గ్రెన్ డ్రయర్లను ఒక్కోటి 14 లక్షల 40 వేల రూపాయల వ్యయంతో కొనుగోలు చేయడం జరిగింది. తాత్కాలికంగా వీటిని ఒకటి తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్లో మరొకటి మిర్యాలగూడ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తిప్పర్తి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన సంచార గ్రెన్ డ్రయర్ యంత్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమను ఆరబెట్టే యంత్రం పనితీరు, ప్రయోజనాలు ,ఇబ్బందులు అన్ని విషయాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వెంటనే యంత్రం సరఫరా చేసిన ప్రతినిధులను పిలిపించి యంత్రం పని తీరును పరిశీలించి వచ్చే సీజన్ లో రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేసిన ఈ ధాన్యం తేమ ఆరబెట్టే యంత్రం తేమ శాతం ఎక్కువగా ఉన్న సమయంలో 17 శాతానికి తగ్గించే అవకాశం ఉంది. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్ , మార్కెటింగ్ సెక్రెటరీ శ్రీధర రాజు,తిప్పర్తి తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.




# ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనుల పనితీరుపై అసంతృప్తి

## ఇరిగేషన్ మంత్రి -ఉత్తమ్ కుమార్ రెడ్డి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో అభివృద్ధిలో భాగంగా పలు ఎత్తిపోతల పథకాలను పరిశీలించుటకు శుక్రవారం రోజున పౌరసరఫరాల శాఖ, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా సుడిగాలి పర్యటన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద నిర్మాణంలో ఉన్న ఎంబిసి లిఫ్ట్ పనులను, నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనులు ఆలస్యం పై అసంతృప్తి వ్యక్తం చేశారు.పంప్ హౌజ్ నిర్మాణం,రైతుల నుండి భూసేకరణ త్వరగా చేయాలని ఆదేశించారు.భూములు కోల్పోయిన రైతులకి నష్ట పరిహారం విషయంలో మానవతా దృక్పదం కోణంలో ఆలోచించి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్ కు సూచించారు.ప్రాజెక్టు ఆలస్యంపై సెంట్రల్ ఇరిగేషన్ డిజైనింగ్ ఆఫీసర్(సిసిడిఓ) ఎం ఎస్ రెడ్డి తో మాట్లాడారు.45 మీ.ల లోతు తర్వాత లైమ్ స్టోన్ వచ్చే అవకాశం ఉందని సిసిడీఓ మంత్రికి వివరించారు.పంపుల కోసం ఒక్కోపంపు పనిచేయడానికి 16 మెగావాట్ల పవర్ కెపాసిటీ అవసరమని ,21,500 హెచ్ పి సామర్థ్యం గల పంపులు అవసరమవుతాయని,ఇందుకోసం ట్రాన్స్కో అధికారులతో సమన్వయం చేసుకోవాల్సి ఉందని తెలిపారు.వచ్చే 10 తేదీ నాటికి ప్రాజెక్టు డిజైన్ వస్తుందని వెల్లడించారు.సాంకేతిక కారణాలను చూపి ఆలస్యం చెయ్యవద్దని,ఇప్పటికే ఎంబిసి పై చాలాసార్లు రివ్యూ నిర్వహించామని,పనులలో మాత్రం ఆశించినంతగా పురోగతి లేదని మంత్రి ఉత్తమ్ అన్నారు.191 ఎకరాల భూసేకరణతో 53 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగడం ఒక చరిత్ర అని తెలిపారు.మూడు మండలాలలోని 19,295 మంది రైతులు లబ్ధిపొందనున్నట్లు చెప్పారు.రాష్ట్ర చరిత్రలో ఇది శాశ్వతంగా,ఐతికి ఉన్నంత కాలం ఈ పథకం నిలిచిపోతుందని వెల్లడించారు.78 ఎకరాల సేకరణ పూర్తి కాగా,మరో 113 ఎకరాల సేకరణ మిగిలి ఉందని,పంప్ హౌజ్ నిర్మాణ పనులు ముడింట రెండు వంతులు పూర్తయిందని ఇరిగేషన్ ఎస్ ఈ రమేష్ బాబు తెలిపారు.20 కి.మీ పైప్ లైన్ వరచాల్సి ఉండగా ఒక కి.మీ పూర్తయినట్లు చెప్పారు.తదుపరి చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో దొండపాడు - రామాపురం క్రాస్ రోడ్ వరకు 20 కోట్లతో నిర్మించిన డబుల్ రోడ్డు ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దొండపాడు గ్రామం ఒకప్పుడు మారుమూల ప్రాంతం అని రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు నిర్మించి గ్రామం లో మౌలిక వసతులు కల్పించి ప్రజల ఆస్తుల విలువలను పెంచి అభివృద్ధి చేయటం జరిగిందని నేడు చాలా చైతన్య వంతమైన గ్రామంగా మారిందని ఇక్కడ ఇప్పుడు భూముల ధరలు కోదాడ, హుజూర్ నగర్ పట్టణాలకు పోటీగా ఉందని తెలిపారు. ఇప్పటికే దొండపాడు 1 లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించి సాగు నీరు సరఫరా చేశామని 394 కోట్ల రూపాయలతో దొండపాడు 2 లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పురోగతిలో ఉన్నాయని అక్టోబర్ నాటికి ఎత్తి పోతల పథకం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ మండలం రెడ్లకుంట గ్రామంలో నిర్మించే రెడ్లకుంట ఎత్తి పోతల పథకం పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి లతో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎక్కువ మిషనరీ, మనుషులను ఏర్పాటు చేసుకొని పనులు త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, డి ఈ శివ ధర్మ తేజ, సత్యనారాయణ ఆర్ %డ% బి ఎస్ ఈ సీతారామయ, డి ఈ రమేష్,అధికారులు,కోదాడ సిఐ రజిత రెడ్డి,చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి ,పోలీస్ సిబ్బం పాల్గొన్నారు.



# పార్క్ స్థలం కబ్జాకు గురైంది స్థలాన్ని కాపాడాలి..

## హైడ్రా కమీషనర్‌కు వినతిపత్రం అందజేత...

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల గ్రామంలోని సర్వే నంబర్లు 218 %డ% 214.ఎ.పరిధిలోని హెచ్ యు డి ఏ.లేఔట్లలో పర్మిట్ నంబర్లు: 4689 ఎంపి 2. హెచ్ 2000..5945.ఎంపీ 2/ హెచ్ 2000 ప్రభుత్వ పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తున్న విషయంపై రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మరియు కాలనీ అధ్యక్షుడు శేఖర్ శుక్రవారం.హైడ్రా కార్యాలయం లోనే కమిషనర్.రంగనాథ్ కి వినతిపత్రం అందజేశారు.ఈ ఫిర్యాదుపై రంగనాథ్ కమిషనర్ తక్షణమే స్పందించి పర్యావరణ పరిరక్షణ, పార్కుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి అంటూ జి హెచ్ ఎం సి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ వేగవంతమైన స్పందన పట్ల అసోసియేషన్ తరపున కాలనీ అధ్యక్షుడు శేఖర్ సభ్యులు మరియు స్థానిక వాసులు హైడ్రా కమిషనర్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ప్రభుత్వ పార్కులు ప్రజల హక్కు వాటిని కాపాడటం ప్రభుత్వాధికారుల బాధ్యత, అనే కమిషనర్ వ్యాఖ్య ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించింది.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రభుత్వం, అధికారులకు క్రింది విషయాలు మరోసారి విజ్ఞప్తి చేస్తోంది:

1. పార్కు స్థలంలో జరుగుతున్న అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలి.
2. నకిలీ పత్రాలతో 1200 గజాల పార్కు స్థలాన్ని 470



గజాలకు మార్చి కబ్జా చేసిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..
3. పబ్లిక్ పార్క్ కు చెందిన గోడను తిరిగి నిర్మించి, ఆ స్థలాన్ని ప్రభుత్వ హక్కుగా పునరుద్ధరించాలి..

పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యానికి పార్కులు అత్యంత అవసరం... అధికారుల ఇటువంటి స్పందన ప్రజాస్వామ్యంలో ప్రజల నమ్మకాన్ని నిలబెడుతుంది.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల సతీష్ నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొని అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చందు, బాలరాం ఈశ్వర్ రెడ్డి తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్.



# ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## -ఖమ్మం పోలీస్ కమిషనర్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులకు ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి పునరావాసం కల్పించి సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిని ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేశారని తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు హెూటల్స్ వ్యాపార సముదాయాలు గోదాములు గోదాములు మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్-10లోభాగంగా గతేడాది 79 మందికి వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది అపరేషన్ స్మైల్ - 11 కార్యక్రమం ద్వారా 53 వెట్టి చాకిరీ నుండి రక్షించి 44 మంది బాలలను తల్లిదండ్రులు అప్పగించినట్లు తెలిపారు. మరో 9 మందిని రెస్క్యూ హెూమ్ తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు, సత్యనారాయణ విజయ భస్కర్ రెడ్డి, (డిప్యూటీ కమిషనర్ ,కార్మిక శాఖ) టి. విష్ణు వందన (డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్) డాక్టర్ చందన (నోడల్ ఆఫీసర్ హెల్త్ డిపార్ట్మెంట్)అనిత (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు) ఇన్స్పెక్టర్ స్వామి పాల్గొన్నారు.

# జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఎంబీసి నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

## -జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి



**ఖమ్మం / అక్షిత బ్యూరో :**

జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి అర్హత గల ఎంబీసి నిరుద్యోగ యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమం (4) రోజుల పాటు హైదరాబాద్ లో అందించడం జరుగు తుందని శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన సదుపాయం ట్రావెలింగ్ అలవెన్సు వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వరకు వయస్సు ఉండాలని ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణా కార్యక్రమం ఇవ్వనున్నట్లు వీరి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల వరకు ఉండాలని అన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 12 లోపు వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని దరఖాస్తు ఫారానికి ఆధార్ కార్డు కుల ఆదాయ ధృవీకరణ పత్రం విద్యార్హత సర్టిఫికెట్లను జత చేసి ఖమ్మం కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 14 లోపు సమర్పించాలని నిరుద్యోగ ఎంబీసీ యువతీ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైభవం గా గోల్కొండ కోటలో ఆషాఢ మాసం బోనాలు విరాళం అందించిన కృష్ణమూర్తి చారి..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణలో వైభవంగా జరిగే ఆషాడ మాసం బోనాలు సందర్భంగా గోల్కొండ కోటలో జగదాంబ మహంకాళి అమ్మవారిబోనాల ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగాయి. బోనాల కోసం తనవంతుగా కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మెన్ మరియు పటాన్చెరు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి 10,121 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సాయిబాబా చారి , శ్రీకాంత్ చారి, సురేష్ చారి, శివ చారి, రాజేందర్ , సాయి వెంకట హర్ష చారి, సునంద కృష్ణమూర్తి, సుజాత రాజేందర్ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి గారు మాట్లాడుతూ గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారి బోనాలు ఎంతో ఘనంగా జరిగాయని , కృష్ణమూర్తి జగదాంబ మహంకాళి అమ్మవారి బంగారు బోనం ఎత్తుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మరియు భక్తులు అత్యధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారని, అమ్మవారి ఆశీస్సులు భక్తులకు ఎల్లప్పుడూ ఉండాలని, మన రాష్ట్రం మరియు దేశ ప్రజలందరూ సురక్షితంగా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి దయ ఎల్లప్పుడూ సర్వ మనవాలి పై ఉండాలి అని కోరుకున్నారు.





# జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్ పాల్గొనాలి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్స్%ు%హెల్పర్స్ కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్ప కాయల శోభ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గురువారం సమ్మె నోటీసులు సీఐటీయూ నాయకులు, అంగన్వాడీ టీచర్ల తో కలిసి చేర్యాల ఐసిడిఎస్ కార్యాలయంలోని అధికారులకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శోభ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను బలహీనపరచడం కోసమే పీఎం శ్రీ పథకాన్ని తీసుకువచ్చారని, ఐసిడిఎస్ కు వస్తున్న నిధులను దారి మళ్లించి పీ ఎం శ్రీ కి ఖర్చు చేస్తున్నారని, గో నెంబర్ 14 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ఆర్గనైజ్డ్ క్రైమ్స్ పై దృష్టి పెట్టండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితి వదలొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ టాస్క్ ఫోర్స్ పోలీసులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ శుక్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని తొలి సారిగా సందర్శించారు. టాస్క్ ఫోర్స్ కార్యాలయమునకు చేరుకున్న సీపీకిటాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ మొదటగా టాస్క్ ఫోర్స్ కార్యాలయం పరిసరాలను పరిశీలించిన అనంతరం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారు.. ఇప్పటికి వరకు ఎలాంటి నేరగాళ్ళ పట్టుకున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టావ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తుల సమాచారం కోసం బలమైన ఇన్ఫార్మర్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించాలని. టాస్క్ ఫోర్స్ లో క్వాలిటీ వర్క్ కావాలని, నేరానికి సంబందించి మూలలకు వెళ్ళి నేరస్తులను పట్టుకోవాలని,తప్పుడు చర్యలకు పాల్పడితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడుతామని నేరస్థులకు భయం కలిగిస్తూనే ప్రజలకు టాస్క్ ఫోర్స్ పోలీసులపై నమ్మకం, గౌరవాన్ని పెంపోందించాలని,అలాగే టాస్క్ ఫోర్స్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం.. జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన సహాయాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు,శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా మియాపూర్ డివిజన్,స్టాలిన్ నగర్ లో నివాసముంటున్న అమూల్య అనే లబ్ధిదారులకు చెక్ అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు తాత్కాలిక ఆర్థిక భద్రతను అందించే శక్తివంతమైన సాధనం. మానవతా దృక్పథంతో ఈ సహాయం పొందిన ప్రతి కుటుంబానికి ఇది కొంత ఊరటను ఇస్తుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల సంజీవ్ రెడ్డి, వీరమల్ల వీరేందర్ గౌడ్, తిరుపతి, మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, మానేపల్లి సాంబశివరావు, దోర్నాల రవికుమార్ గౌడ్,యలమంచి ఉదయ్ కిరణ్, ప్రభాకర్ గౌడ్,రేణుక,సరస్వతి,కవిత, శంకర్ గౌడ్,నవీన్, అశోక్ గౌడ్,భాషిపాక యాదగిరి,దోంతి శేఖర్, పరుశు రాములు,డాన్ వెంకట్,సింహ్,శ్రీకాంత్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు,లబ్దిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

- తెలంగాణ రాష్ట్రం స్త్రీ నిధి అధ్యక్షురాలు గాలెంక ఇందిర

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో స్త్రీ నిది ద్వారా మహిళా సంఘ సభ్యులకు రుణాలు అందజేయడం జరుగుతుందని స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు గాలెంక ఇందిర అన్నారు. ఇంటి పై కప్పు సోలార్ సిస్టం



ఉపయోగించుకోవడం ద్వారా మహిళలు ఆర్థిక స్వలంబన పొందుతారని మహిళా సంఘ సభ్యులు ఇదివరకు తీసుకున్న స్త్రీ నిధి అప్పులు త్వరగా చెల్లించాలని ప్రభుత్వం ఇచ్చే ఇన్సెంటివ్ ఆరులు అవుతారని స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యులు తీసుకున్న అప్పుకు ఇన్సూరెన్స్ ఉంటుందని తెలియజేశారు. గేదలు ఆవులు చార్జింగ్ ఆటోలు, నాటు కోళ్ల పెంపకంకు. రుణాలు అందజేస్తున్నాం అని ఆమె తెలియజేశారు.

# మియాపూర్ 108 డివిజన్ బిజెపి యువ మోర్చా ప్రెసిడెంట్ గా మన్యం నియామకం పట్ల హర్షం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ నూతన కార్యవర్గ నియామక కార్యక్రమం మరియు వికసిత్ భారత్ లక్ష్యంపై కార్యశాల మరియు ప్రధానవ ంంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి అయి అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ కార్యశాల ఈ కార్యక్రమం,డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ పాల్గొని మియాపూర్ డివిజన్ బిజెపి మియాపూర్ 108 డివిజన్ యువ మోర్చా అధ్యక్షులు గా మన్యం ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి పార్టీ యువ నాయకులు ప్రవీణ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ కి అంకిత భావంతో కష్టపడి పని చేసిన మన్యం సేవల ను గుర్తించిన లోశేరిలింగంపల్లి శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ కు ధన్య వాదాలు తెలుపుతూ మియాపూర్ డివిజన్ బి జే వై యం యం నూతనఅధ్యక్షుడు గా నియామకం అయిన మన్యం కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జాయింట్ కన్వీనర్ మియాపూర్ మని భూషణ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,వికసిత్ భారత్ జిల్లా కో కన్వీనర్ స్రవంతి , సీనియర్ నాయకులు మనోహర్, కుమారస్వామి, నారాయణరెడ్డి, ఆకుల మహేష్,మాణిక్యరావు నాగులు శ్రీశైలం పట్టాభిరామ్, చందు గణేష్, కిరణ్ కుమార్ రెడ్డి, నరసింహారాజు,విద్యా పాండే, విజేందర్ సింగ్,రవి గౌడ్,డివిజన్ సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# జిపి కారో బార్లను ముందస్తు అరెస్టు...

**ౕ జనగామ, అక్షిత ప్రతినిధి:**

సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులో తలపెట్టిన చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ముట్టడికి తరలి వెళ్లకుండా ముందస్తుగా జిపి కార్మికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై ఎస్ కే హమీద్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన కారోబార్లను ముందస్తుగా అరెస్టు చేసి... సొంత పూచే కత్తిపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జేఏసీ నాయకులు కాళ్ల ప్రభాకర్, కొమురవెల్లి శ్రీనివాస్, టేకులపల్లి రాజు, ఎండి అన్వర్, గొల్లపల్లి బాబు గౌడు లను అదుపులోకి తీసుకొని వదిలిపెట్టారు.




# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొలనుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట నరసింహం, పిఎసిఎస్ డైరెక్టర్ తోట యోగానందం తల్లి తోట రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నరసింహ నాయక్, మాజీ%యి% ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, బి ఆర్ఎస్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంపాక్ట్ ర్యాంకింగ్స్ 2025లోప్రపంచ గుర్తింపు సాధించిన గీతం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

యునైటెడ్ కింగ్డమ్ ఆధారిత ర్యాంకింగ్ ఏజెన్సీ ప్రచురించిన ప్రతిష్టాత్మక టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంపాక్ట్ ర్యాంకింగ్స్-2025లో గీతం గణనీయమైన ప్రపంచ గుర్తింపును పొందిందని డైరెక్టరేట్ ఆఫ్ అక్రిడిటేషన్, ర్యాంకింగ్, ఐ క్యూ ఎ సి గర్వంగా ప్రకటించింది. ఆ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.రాజా ప్రభు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించారు.ఒక ప్రధాన మైలురాయిగా చెప్పుకోదగ్గ, ఐక్యరాజ్య సమితి 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల లో గీతం ర్యాంకు పొందినట్టు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అతి కొద్ది విశ్వవిద్యాలయాలు మాత్రమే ఈ ప్రత్యేకతను సాధించనట్టు తెలిపారు. స్థిరత్వం, విద్యా నైపుణ్యం, సామాజిక ప్రభావం పట్ల గీతం యొక్క దృఢమైన నిబద్ధతను ఈ విజయం నొక్కి చెబుతోందన్నారు.ఏడు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో, వంద ఉత్తమ ప్రపంచ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా గీతం గుర్తింపు పొందడం ఈ ఏడాది ర్యాంకింగ్స్ లో ఒక విశిష్ట విజయంగా పేర్కొన్నారు. సరసమైన, స్వచ్ఛమైన శక్తి విభాగంలో గీతం 81వ ర్యాంకు సాధించిందని, ఇది సంస్థ ప్రయాణంలో తొలి, అద్భుతమైన ఘనతగా అభివర్ణించారు.

గత నాలుగేళ్లుగా ఈ ర్యాంకింగులలో గీతం స్థిరమైన పురోగతిని ప్రదర్శిస్తోందని, 2022లో నాలుగు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల విభాగాలలో, 2023లో ఎనిమిది, 2024లో 12, ఈ ఏడాది 17 విభాగాలలో గీతం క్రమాభివృద్ధిని ప్రదర్శించినట్టు డాక్టర్ రాజా ప్రభు వివరించారు. విద్యావేత్తలు, పరిశోధన, సమాజంతో మమేకం




కావడంలో స్థిరత్వాన్ని, గీతం యొక్క వ్యూహాత్మక ఏకీకరణను ఈ ఎదుగుదల ప్రతిబింబిస్తోందన్నారు. ఆవిష్కరణ, సామాజిక ఔచిత్యం, నిరంతర అభివృద్ధి ద్వారా అర్థవంతమైన మార్పు వైపు సంస్థను నడిపించడంలో గీతం నాయకత్వం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల సమిష్టి ప్రయత్నాలకు ఈ గుర్తింపు నిదర్శమని చెప్పారు.

ఈ మైలురాయిని చేరుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ రాజా ప్రభు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రపంచ ప్రమాణాలను అందుకోవడానికి గీతం కట్టుబడి ఉందని, అన్ని వేదికలలో ఈ గర్వించదగ్గ క్షణాలను పంచుకోవడాన్ని కొనసాగిస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్ల పై కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల వెళితే జరిమానా...?

## ఎస్సై ఎస్.కె హమీద్....

**జనగామ, బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాల ట్రాక్టర్ల ఓనర్లకు సూచన... కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్లపైకి వస్తే రోడ్లు పాడవుతాయి... ప్రజలు ప్రమాదాలకు గురి అవుతారు. రోడ్ల పై కేజీ వీల్స్ తో వెళితే జరిమానా పడుతుందని... ఎస్సై ఎస్.కె. హమీద్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...



ట్రాక్టర్ ఓనర్స్ బురద దున్నడానికి కేజీ వీల్స్ వేసుకొని రోడ్ల పైన ప్రయాణించ కూడదు... అలా ప్రయానించి దొరికినట్లయితే... మొదటి సారిగా రూ.10000/- జరిమానా... ?రెండోసారి పట్టుబడినట్లయితే రూ.20000/- జరిమానా...?మూడోసారి పట్టుబడినట్లైతే ట్రాక్టర్స్ సీజ్ చేయడం జరుగుతుందని... ఎస్సై ఎస్.కె. హమీద్ తెలిపారు.

# మూలాలను తాను ఎప్పుడూ మరిచిపోలేదన్నారు. మంత్రి సీతక్క

**జీవో 49ను మొదటి నుంచీ వ్యతిరేకించానన్నారు**

**ఆదివాసీల జోలికి వెళ్లొద్దని అధికారులను ఆదేశించాను ఒకరిద్దరు మినహా ఎవరూ వారి జోలికి వెళ్ళడం లేదు**

**మావోయిస్టుల లేఖపై మంత్రి సీతక్క**

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తానెప్పుడూ ప్రజా క్షేత్రం లోనే ఉంటానని ఆదివాసులకు తానెప్పుడూ అండగా ఉంటానని, ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్ప.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు.



కాగా, ఆదివాసీల వ్యవహారంపై మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క, ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. ఈ జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు. తాను తన మూలాలు మరువలేనిదని చెప్పుకొచ్చారు.

# కె.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ స్కూల్



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

ప్రతి ఒక్కరూ ఉచిత డ్రైవింగ్ స్కూల్ లో ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు అన్నారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలో కల్వకుంట్ల వంశీధర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ స్కూల్ ను కె.వి.ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ ఇట్టి ఉచిత డ్రైవింగ్ స్కూల్ శిక్షణలను చిన్నకోడూరు మండలం, నంగునూరు మండల కేంద్రలలో ప్రారంభించాం. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు శిక్షణ కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లూ బాక్స్ వెంకట్, పప్పు రాజిరెడ్డి, దుబ్బుడు రాజిరెడ్డి, ప్రభాకర్ గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మీద తప్పుడు ఆరోపణలు చేయడం తగదు

**కాంగ్రెస్ నాయకుల మధ్య వర్గ విభేదాలు సృష్టిస్తున్న నారగోని అంజయ్య గౌడ్ ను సస్పెండ్ చేయాలి**

**జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ కన్నెబోయిన గంగరాజు**

**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి :**

ఎమ్మెల్యే మందుల సామేలు పై మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ తప్పుడు ఆరోపణలు చేయడం తగదని జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ కన్నెబోయిన గంగరాజు అన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగరాజు మాట్లాడుతూ.. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పై తప్పుడు ఆరోపణలు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు వర్గ పంచాయతీలు పెడుతూ కాంగ్రెస్ పార్టీని ఆగం చేస్తున్న వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు. ఎంపీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఓట్లు వేయమని ప్రచారం చేసిన వ్యక్తి అతను అన్నారు. నారగోని అంజయ్య గౌడ అనే వ్యక్తి ఇసుక నడపాలని ఎమ్మెల్యే కోరగా ఎమ్మెల్యే మాట వినలేదని ఎమ్మెల్యే మీద కక్ష పెంచుకొని కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య వర్గ విభేదాలకు దారితీస్తుండని అన్నారు. ధర్మారం చెరువు నుంచి అక్రమంగా మట్టి తీస్తున్నారని ఆరోపణలు చేస్తున్నాడన్నారు. ధర్మారం గ్రామం ప్రజల అంగీకారంతోనే చెరువు పూడిక తీసి రైతులు వారి పొలాల్లో మట్టిని పోసుకుంటున్నారన్నారు. వర్గ విభేదాలకు దారితీస్తున్న నారగోని అంజయ్య గౌడ్ అనే వ్యక్తిని పక్కన పెట్టి కాంగ్రెస్ నాయకుల మంతా వర్గ విభేదాలు పక్కన పెట్టి అందరం కలిసి పని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మండల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# .ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య విద్య కళాశాలల్లో వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక

## రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి,నర్సంపేట,జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లుడాక్టర్ సత్య శారద స్నేహ శబరీష్, లతో కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, హనుమకొండ వరంగల్ జిల్లాల్లోని అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా కాకతీయ మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. కేఎంసిలోని హేమటాలజి విభాగాన్ని, వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేఎంసి లో ఉన్న ప్రధానమంత్రి స్వస్త్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్ వై ) ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ సమీపంలోని ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆస్పత్రిని కమిషనర్ సందర్శించి అక్కడికి వస్తున్న పేషంట్స్, అందిస్తున్న ఓపి సేవలను గురించి ఏ విధంగా మెడికల్ వ్యర్థాలను ఎక్కడికి తరలిస్తున్నారు, ఎలా తరలిస్తున్నారనే వివరాలను సంబంధిత వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. వరంగల్ ఎంజీఎంతో పాటు సికేఎం ఆస్పత్రులను సందర్శించి వాటి వివరాలను, సమకూర్చాల్సిన సౌకర్యాలను గురించి వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. కాకతీయ మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. వరంగల్ ఎంజీఎం, ఆస్పత్రిని ఓపి విభాగాలను సందర్శించి ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని, ఓపి నమోదు కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారని కమిషనర్ పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని ఈ ఔషధీ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా ఎంజీఎం ఆసుపత్రిలో ఓపి సేవల విభాగంలో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంజీఎం ఆస్పత్రుల్లోని నియోనాటల్ వార్డులను, వంట గదిని సందర్శించి అక్కడున్న సౌకర్యాలు, కావలసిన పరికరాలు, డాక్టర్లు, నర్సుల వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రినిసందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా






వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, కేఎంసి ఏడి రమేష్, ప్రసాద్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరి, సికేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునీత, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి లో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలి

## రెవెన్యూ అదనకు కలెక్టర్ వీరారెడ్డి



**అడ్డగూడూరు అక్షిత ప్రతినిధి :**

భూభారతి రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో లేకుండా దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శు క్రవారం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు రెవిన్యూ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభారతి రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. పెండింగ్ మ్యూటేషన్,డేటా కరెక్షన్, మిస్సింగ్ సర్వే నెంబర్ల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి జూలై 31వ తేదీ వరకు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు, రెవిన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రజల అవసరాలు గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుంది

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలకు గుర్తించి పనిచేయడంతో పాటు స్త్రీలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంలో అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి, ఉపాధి హామీ భవన ఆవరణలో స్త్రీలు,పురుషులకు సౌకర్యార్థం వేరు వేరుగా సామూహిక మరుగుదొడ్లు నిర్మాణమునకు తాహసిల్దార్ సరితతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ నిధుల నుండి రూ 2.10 లక్షలు, 15వ ఫైనాన్స్ నిధుల నుండి రూ 90 వేలు మొత్తం రూ. 3 లక్షలు అంచనా వ్యయంతో ఇట్టి మరుగుదొడ్లను నిర్మించుటకు ప్రభుత్వం స్వీకారం చుట్టడం ఎంతో సంతోషకరమన్నారు. మండల కేంద్రంలో సామూహిక మరుగుదొడ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, సామూహిక మరుగుదొడ్లు నిర్మించడం పట్ల ప్రజల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరిసింగ్, ఏపీఓ రవి,ఏపీఎం రామలక్ష్మీ ,ఈసీ వై శ్రీనివాసు,టీఏ సురేష్,సీవో విజయ్ సంఘమిత్ర అధ్యక్షురాలు సరిత, ఉపాధ్యక్షురాలు విజయకుమారి , జ్యోతి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ పాల్గొన్నారు.



# ఆగస్టు నెల మొదటి వారంలో ఫ్యాక్టరీ ప్రారంభం

## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నీ సందర్శించిన రాష్ట్ర మంత్రులు..



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం లోని నర్మేట లో నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని శుక్రవారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , దామోదర రాజనర్సింహా లు అధికారులతో కలిసి నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయిల్ ఫెడ్, ఏజెన్సీ అధికారులతో పనుల పురోగతిపై అరా తీసి ఆగస్టు మొదటి వారం లోపల పూర్తిస్థాయిలో పనులు కంప్లీట్ కావాలని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ నర్మేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే నిర్మాణం చేయడం జరిగిందని, బిఆర్ఎస్ ఆయంలో ఫ్యాక్టరీ కి కావలసిన ల్యాండ్ మాత్రమే సెలెక్ట్ చేశారని అన్నారు. తెలంగాణలోనే నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ అన్ని వసతులతో రిఫైనరీ, ప్యాకింగ్ యూనిట్, కూడా ఫ్యాక్టరీలో ఉంటాయన్నారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం పామ్ ఆయిల్ రైతుల నడ్డివిరుస్తుందని , మనదేశంలో ప్రతి ఏడాదికి లక్ష కోట్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటుందని దిగుమతి సుంకం 27 శాతం నుంచి 17 శాతం కు తగ్గడం వల్ల ఆయిల్ ఫామ్ రేటు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాబోయే రోజుల్లో ప్రతి 31 జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని ఫ్యాక్టరీలు నిర్మాణం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, అబ్దుల్ హమీద్ , జిల్లా అగ్రికల్చర్ హార్టికల్చర్ అధికారులు ,ఎమ్మార్వో సరిత,కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరి, రంగ అశోక్ గౌడ్ , నర్మెట కాంగ్రెస్ అధ్యక్షుడు మోతకని కనకయ్య, మండలం కాంగ్రెస్ నాయకులు , ఆయిల్ ఫెడ్ అధికారులు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**మిర్యాలగూడ, జూన్ 27 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్లకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం10 సంవత్సరాలలో నిరుపేదలకు ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిల ఆశీర్వాదంతో సాధ్యమైందన్నారు. పేదవాడికి కూడు గూడు కావాలన్న కాంగ్రెస్ పార్టీతో సాధ్యపడుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ యమునా, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు వంగాల కృష్ణారెడ్డి, తిప్పన రామ్ రెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, జెట్టి చంద్రయ్య, మంద సైదులు, గ్రామ కార్యదర్శి రేవతి, పోలే రవి, మట్టయ్య, కూరాకుల నాగరాజు, సత్యం, రామంజి పాల్గొన్నారు.




# పాఠ్య పుస్తకాలు అమ్మొద్దు

**మిర్యాలగూడ, జూన్ 27 అక్షిత ప్రతినిధి :**

నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతి లేకుండా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న నారాయణ స్కూల్ రూంలోని పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులు, ఎంఇఓ ఎల్. బాలునాయక్ చే స్వాదీనం చేయించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం నారాయణ స్కూల్ పాఠశాల ఆవరణలో ఎలాంటి అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఇష్టానుసారంగా వేలాది రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారని తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం ఆ పాఠశాలకు చేరుకొని బుక్స్ రూమ్లో ఇష్టానుసారంగా అమ్ముతున్నారని చెప్పేసి ఆ బుక్స్ అన్ని బయటకు తీసి స్కూల్ ముందు పెట్టి ధర్నా నిర్వహించారు. వెంటనే స్థానిక ఎంఈఓ బాలు నాయక్ కు సమాచారం ఇచ్చి నారాయణ స్కూల్ పాఠశాల పాఠ్యపుస్తకాలను సీజ్ చేయించారు. ఒకపక్క విద్య హక్కు చట్టం అమలు చేయాలని చెప్తున్నా పాలకవర్గాలు పట్టించుకోని పరిస్థితి ఉంది విద్య మొత్తం వ్యాపారం చేస్తున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. మిర్యాలగూడలో అనేక ప్రైవేటు పాఠశాలలో పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారని సమాచారం ఉంది తక్షణమే ఎంఈఓ చొరవ తీసుకొని వాటిని సీజ్ చేయవలసిందిగా ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ, మోహన్, సాయి, చరణ్, తరుణ్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేసిన టీ పి సి సి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి.....



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

నంగునూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కి ముఖ్య అతిథులుగా వచ్చిన దేవులపల్లి యాదగిరిఇందిరమ్మ ఇండ్ల కలని నిజం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అనినంగునూర్ మండలంలో అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడమే నా బాధ్యత అని మరో సారి గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు పతకాలని ఒక్కొక్కటిగా నెర వేస్తుంది అని చెప్పారు గత బి అర్ ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన పాపాన పోలేదు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తున్నది కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద తప్పుడు ప్రచారం చేసి ప్రజలని తప్పుదోవ పట్టిస్తే చూసి ఊరుకోము అని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ చంద్రకళ,మండల అధ్యక్షుడు తప్పేట శంకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు అనరాజు నాగరాజు, ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు గంజికుంట్ల వెంకన్న 25 వేలు విరాళం

## - వెంకన్నను సన్మానించిన ఎస్సై

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో భద్రత పరిరక్షణలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప ప్రజావేదిక దినపత్రిక ఎడిటర్ గంజికుంట్ల వెంకన్న 25 వేలు విరాళాన్ని అందించారు.తానే స్వయంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఈ మొత్తాన్ని ఎస్సై సంతోష్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై పి సంతోష్ మాట్లాడుతూ గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు కీలకంగా మారాయి. ఇవి నేరాల నివారణకు తోడ్పడతాయి.ఒక సీసీ కెమెరా వంద మంది కానిస్టేబుళ్ల పని చేస్తోంది. ఇది ఏడాది పొడవునా 24 గంటలూ నిఘా చేస్తూ ప్రజల రక్షణలో భాగస్వామ్యమవుతోంది అని తెలిపారు. అంతేకాకుండా వెంకన్న లాంటి వారు ముందుకు రావడం అనందకరం. ప్రతి ఒక్కరూ తమ గ్రామ భద్రత కోసం ఈ విధంగా చొరవ చూపాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం ఇచ్చిన గంజికుంట్ల వెంకన్నను ఎస్సై ఘనంగా సన్మానించారు. గ్రామ భద్రతపై ఆయన చూపిన చొరవ ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఖాసీం చెన్నారం పీఏసీఎస్ చైర్మన్ చింతనిప్పు సైదులు మాజీ సర్పంచ్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు గంజికుంట్ల వెంకన్నను అభినందించారు.






# రోడ్డెక్కిన తెలంగాణ ఉద్యమకారులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న 250గజాల స్థలం 10 లక్షలు ఇంటి నిర్మాణం కి ఆర్థిక సహాయం ఉద్యమకారులకు పెన్షన్ హెల్త్ కార్డ్ లు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని నిరసిస్తూ వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులతో ఖమ్మం స్థానిక మయూరి సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించారు.సోనియా గాంధీ ఇచ్చిన 6 వ గ్యారెంటీ ని వెంటనే అమలు చేయాలని లేకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా ఉద్యమకారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ డా.కేవి కృష్ణారావు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య అర్వపల్లి విద్యాసాగర్ పగడాల నరేందర్ లింగనబోయిన సతీష్ జడల వెంకటేశ్వర్లు నెల్లూరి అచ్యుతరావు బచ్చల పద్మా చారి పాలకుర్తి కృష్ణ చౌహాన్ సీపీఐ పార్టీ నాయకులు సింగ్ నరసింహారావు మేకల శ్రీనివాస్ దేవిరెడ్డి విజయ్ గాదె లక్ష్మీనారాయణ ఎస్కే సైదా సిహెచ్




సీతామహాలక్ష్మి ఫోరం జిల్లా మహిళ అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి తీగల సతీష్ పునుకుల కోటేశ్ బత్తిని మధు గౌడ్ బురాన్ అసిఫ్ అహ్మద్ కోడిరెక్క ఉమాశంకర్ నెమలికొండ వంశీ చావ రమేష్ వాసీం ఖాన్ ఈదుల రాజేష్ బెల్లంకొండ చైతన్య బాణోత్ రమేష్ దరిపల్లి వీరబాబు బాలకృష్ణ కొమ్ము కృష్ణ కొరివి ధనలక్ష్మి గ్లోరి పోతురాజు రమ దేవి మరియకుమారి నాగుల్ మీరా రెడ్డి అశోక్ సింగ్ గాజుల రవి చల్లపల్లి అజయ్ అలవాల నాగేశ్వరరావు మహంకాళి ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పున్నయ్య మృతి పార్టీకి తీరని లోటు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట రెడ్డి

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధ పడుతూ మృతి చెందిన రామాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కడపు పున్నయ్య పార్ధివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూతుకూరి వెంకట రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కి పున్నయ్య చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి పార్టీ కి తీరని లోటు అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, సిరిపురం గ్రామ మాజీ సర్పంచ్ మొక్క బిక్షపతి, రత్నవరం గ్రామ మాజీ సర్పంచ్ విజయ్ వర్ధన్ రెడ్డి,కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ వద్దు జ్యూట్ బ్యాగులే ముద్దు

### వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటు పడాలని ప్రముఖ సంఘ సేవకులు, ప్రముఖ బిల్డర్ బిఆరెస్ సీనియర్ నాయకులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు. అయన ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధించడం కోసం పర్యావరణాన్ని కాపాడేందుకు తన సొంత ఖర్చులతో పదివేల జ్యూట్ బ్యాగులను శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పలు కాలనీలలో పంపిణీ చేశారు. ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్ ను నిషేదించాలని, ఎవరు వాడకూడదనీ సూచించారు. అభివృద్ధి పేరుతో మనమే ఉన్న చెట్లను నరుకుతూ, మొక్కలు పెంచడం లేదని ఆవేదన వ్యక్త%శీ% చేశారు. చేతులారా మనమే పర్యావరణాన్ని పాడుచేసుకుంటున్నామని, అందరూ బాధ్యత తీసుకొని ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని, చెట్లను పెంచాలనీ కోరారు. ఈ జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమంలో టిఆర్ఎస్ శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు బాబు మోహన్ ముద్దంగుల మల్లేష్, మల్లేష్ యాదవ్, జనార్ధన్ గౌడ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తులపై స్టిక్కర్స్ వేయాలి



**మిర్యాలగూడ, జూన్ 27 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపాలిటీ మెప్మా విభాగంలో మహిళా సంఘాలలో బ్యాంకు లింకేజీ, పీఎం విశ్వకర్మ రుణాలు తీసుకొని యూనిట్ ఏర్పాటు చేసుకున్న వారి వద్దకు వెళ్లి మెప్మా నల్లగొండ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కోటేశ్వరరావు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలు తయారు చేసే ఉత్పత్తులపై వారి షాపు పేరు వారి బ్రాండ్ ఉండే విధంగా స్టిక్కర్స్, ప్యాకింగ్ అమర్చుకోవాలన్నారు. ఇదేవిధంగా ఇంకా యూనిట్ బలోపేతం కావడానికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఇంకా నైపుణ్యంతో కూడిన శిక్షణ ఇప్పించి సంఘాల బలోపేతానికి రుణాలందించి సహాయపడతానని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా టిఎంసి బక్కయ్య, సిఓ వెంకటేశ్వర్లు సతీష్ , సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను పరిష్కరించటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### -ప్రజా ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

హైదరాబాద్ గాంధీ భవన్ లో టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతి రోజూ ఇద్దరు ప్రజా ప్రతినిధులతో ముఖా ముఖి కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండీ రియాజ్ తో కలిసి పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా పాలనలో మేలు జరుగుతుందని ప్రజలంతా సంతోషంగా



ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు పలు ఫిర్యాదులు అందాయని సంబంధిత శాఖలకు వాటిని నివేదించి పరిష్కారమ య్యేలా కృషి చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని చెప్పారు.

# కొమ్మూరి సహకారంతో ఆలయ అభివృద్ధికి అడుగులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి,**

జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో, చేర్యాల మండలంలోని నాగపురి గ్రామంలో ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కీలకమైన అడుగులు వేయబడినాయి. గత కొంత కాలంగా అభివృద్ధికి నోచుకోని ఆలయాన్ని ప్రతాపరెడ్డి స్వయంగా సందర్శించి, పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో ఆలయ అభివృద్ధికి అవసరమైన ఎస్టిమేషన్ తయారు చేయించగా, దాదాపు రూ. 31 లక్షల వ్యయం అవుతుందని తేలింది. వెంటనే ప్రతాపరెడ్డి, మంత్రి కొండ సురేఖను కలుసుకుని, అవసరమైన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి, ఆలయ అభివృద్ధికి మార్గం సుగమం చేశారు. ఇందుకు సంబంధించి ఆర్టి సాంక్షన్ కాపీని శుక్రవారం ప్రతాప్ రెడ్డి చేర్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రవి, ఆలయ చైర్మన్ గూడెపు మహేష్ మరియు కాంగ్రెస్ నాయకులు భీమ లక్ష్మణ్ కు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రతాపరెడ్డికి మరియు మంత్రి కొండ సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

